- aruhi group
www.mahaaprabha.com

# నమస్తే మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

తెలుగు దినపత్రిక

ఆదివారం
16-08-2026

సంపుటి : 01 సంచిక : 145 పేజీలు : 08 వెల : ₹5/- తెలంగాణ , ఆంధ్రప్రదేశ్.

Published From RANGAREDDY TELANGANA.RNI NO : TGTEL/26/A0738 VOLUME 01 ISSUE145 NAMASTEY MAHAAPRABHA



Mr.NAKKA RAJU
Chairman of Mahaaprabha


- రానున్న 5-7 ఏండ్లలో కీలక లక్ష్యాల సాధనపై మోడీ దృష్టి
- ఆత్మనిర్భర్ భారత్‌తో విదేశీ ఆధారితతకు ముగింపు పలకాలి
- కోటి మంది యువతకు ఏఐ నైపుణ్యాల శిక్షణ ప్రకటించిన ప్రధాని
- సప్తధార విజన్‌తో టెక్నాలజీ, ఆవిష్కరణలకు పెద్దపీట
- సెమీకండక్టర్, అణుశక్తి రంగాల్లో స్వావలంబన దిశగా అడుగులు
- మహిళా రిజర్వేషన్ బిల్లు అమలుకు అన్ని పార్టీల మద్దతు కోరిన మోడీ
- స్టార్టప్‌లు, క్వాంటమ్ టెక్నాలజీ, స్పేస్ రంగాల్లో యువతకు కొత్త అవకాశాలు
- దేశ అభివృద్ధికి యువశక్తే అతిపెద్ద లబ్ధిదారులు
- ఎర్రకోట వేదికగా స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో అభివృద్ధి మంత్రం

## వికసిత్ భారత్ కోసం
# సప్తధార విజన్

**2047 వికసిత్ భారత్ లక్ష్యంగా సంస్కరణలకు మరింత వేగం**

2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించేందుకు రానున్న 5-7 సంవత్సరాలు అత్యంత కీలకమని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఎర్రకోటపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన ఆయన, దేశ అభివృద్ధి వేగాన్ని మరింత పెంచేందుకు సంస్కరణలు, సాంకేతిక ఆవిష్కరణలు, యువత నైపుణ్యాభివృద్ధి, మహిళా సాధికారత, స్వావలంబన వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. గత 12 ఏళ్లలో భారత్ అనేక రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని, కరోనా మహమ్మారి, అంతర్జాతీయ సంక్షోభాలు, యుద్ధాలు వంటి సవాళ్లను అధిగమిస్తూ ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని తెలిపారు. దేశ యువతకు కృత్రిమ మేధ (ఏఐ) సహా అత్యాధునిక సాంకేతిక రంగాల్లో శిక్షణ అందించనున్నట్లు ప్రకటించిన మోదీ, 'ఆత్మనిర్భర్ భారత్', 'మేక్ ఇన్ ఇండియా', సెమీకండక్టర్ తయారీ, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు, అణుశక్తి విస్తరణ వంటి కార్యక్రమాలు దేశ భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారు. 140 కోట్ల భారతీయుల సంకల్పం, సామర్థ్యమే వికసిత్ భారత్‌కు బలమైన పునాదిగా నిలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.









03

## నీటి హక్కుల విషయంలో
# రాజీపడేదే లేదు

**పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం..రైతుల కండ్లల్లో ఆనందం చూస్తాం**

- విద్యాసూచీలో రాష్ట్రాన్ని 18వ స్థానానికి చేర్చాం
- మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకే సీఎం కప్
- టీజీఐపాస్ ద్వారా 1.29 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం
- 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా లక్ష్యం : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- గోల్కొండ కోటలో జాతీయ జెండావిష్కరణ

హైదరాబాద్ ఆగస్టు 15 (మహాప్రభ)
కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన నీటి హక్కుల విషయంలో రాజీపడేదే లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రతీ నీటి బొట్టునూ సాధించి తీరుతామన్నారు. తుమ్మిడిహెట్టి నుంచి పాలమూరు వరకు పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యక్రమంలో పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని ఆయన హామీనిచ్చారు. వ్యవసాయాన్ని పండుగగా మార్చి రైతుల కండ్లల్లో ఆనందం చూస్తామని వ్యాఖ్యానించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని గోల్కొండ కోటలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఎంకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

-మిగతా 3 లో








## వందేమాతరం ఆలపించని కేరళ

- కేంద్రం ప్రోటోకాల్‌కు భిన్నంగా స్వాతంత్ర్య వేడుకలు
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేళ కేరళలో రాజకీయ వివాదం
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం కేవలం జన గణ మన గీతాన్ని ఆలపించిన ప్రభుత్వం

03



## బడి బాగు చేయ్యండి

- కాక్రోచ్ జనతా పార్టీ కొత్త ఉద్యమం షురూ
- 94 వేల ప్రభుత్వ పాఠశాలలు మూసివేత
- త్వరలో ఆసుపత్రులపై ఉద్యమం చేపడతాం
- సిజెపి చీఫ్ అభిజీత్ దీప్కే వెల్లడి

03



## కళ్యాణలక్ష్మి రద్దుకు కాంగ్రెస్ కుట్ర

- ప్రభుత్వ అవినీతిని బట్టబయలు చేస్తున్న సొంత పార్టీ ఎమ్మెల్యేలు
- రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నా
- తెలంగాణను ఏఐసీసీకి ఏటీఎంగా మార్చిన రేవంత్ సర్కారు
- కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్ ఆగస్టు 15 (మహాప్రభ)
రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రతిపక్షాలు మాత్రమే చెప్పడం లేదనీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన సొంత పార్టీ ఎమ్మెల్యేలే బహిరంగంగా మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని చెప్పారు. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధే ప్రభుత్వ పెద్దలపై అవినీతిని బట్టబయలు చేసే పరిస్థితి వచ్చిందంటే రాష్ట్రంలో పాలన ఎంత దారుణంగా మారిందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. హైకోర్టు తీర్పు మాటున కళ్యాణలక్ష్మి పథకాన్ని రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణను ఏఐసీసీకి రాష్ట్ర ప్రభుత్వం ఏటీఎంగా మార్చిందని

-మిగతా 3 లో




## కేసీఆర్..సాగుపై చర్చకు సిద్ధమా?

- అసెంబ్లీలో చర్చిద్దాం రండీ..రేషన్ కార్డు పేదల ఆత్మగౌరవం
- జగ్గారెడ్డి లాంటి నాయకుడు దొరకడు : ముఖ్యమంత్రి
- సంగారెడ్డిలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం

మెదక్ ప్రాంతీయ ప్రతినిధి ఆగస్టు 15 (మహాప్రభ)
"తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బీఆర్ఎస్, బీజేపీ ప్రశ్నిస్తున్నాయి. ఆ రెండు పార్టీలు ఒకే నాణేనికి బొమ్మ బొరుసులాంటివి. గత ప్రభుత్వంలో వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్.. తన ఫామ్‌హౌస్‌లో మాత్రం వరి సాగు చేశాడు. తాము రైతులకు మేలు చేస్తుంటే ఫామ్‌హౌస్‌లో పడుకుని మాపై విమర్శలు చేస్తున్నాడు. సంగారెడ్డి గడ్డ నుంచి సవాల్ చేస్తున్నా.. రైతులకు తాము చేసిన మేలేంటో... మీరు చేసిన అన్యాయం ఏంటో చర్చించేందుకు అసెంబ్లీకి రండీ" అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చాలెంజ్ చేశారు.

-మిగతా 3 లో



## బలపడుతున్న ఎల్ నినో

- పసిఫిక్‌లో మారిన వాతావరణం
- ఈ ఏడాది చివరినాటికి పెరుగనున్న తీవ్రత

న్యూఢిల్లీ ఆగస్టు 15 (మహాప్రభ)
పసిఫిక్ మహాసముద్రంలో ఒక శక్తివంతమైన ఎల్ నినో ఘటన రూపుదిద్దుకోవడం కొనసాగుతున్నది. 2026 ద్వితీయార్థం, 2027 ప్రారంభంలో ఇది అత్యంత తీవ్రమైన వాతావరణ ఘటనగా మారడానికి 90 శాతానికి పైగా అవకాశం ఉన్నదని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. యూఎస్ నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్(ఎన్‌వోఏఏ) నుంచి వచ్చిన తాజా అంచనా ప్రకారం.. తూర్పు పసిఫిక్ మహాసముద్రంలో సముద్ర ఉష్ణోగ్రతలు గత నెలలో మరింతగా పెరిగాయి. ఇది ఎల్ నినో బలపడుతున్నదనడానికి ఒక ముఖ్యమైన సంకేతం. భూమధ్యరేఖ పసిఫిక్ ప్రాంతంలోని కొన్ని భాగాల్లో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు ఇప్పుడు సాధారణం కంటే 2 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా ఉన్నాయని శాస్త్రవేత్తలు నివేదించారు. వెచ్చని నీరు సముద్ర ఉపరితలం కింద లోతువరకు విస్తరించి ఉన్నది. ఇది రాబోయే నెలల్లో వాతావరణ సరళి మరింత తీవ్రమవ్వడానికి దోహదపడనున్నది.పసిఫిక్‌వ్యాప్తంగా

-మిగతా 3 లో

## వందేమాతరానికి ఖర్గే, సోనియా బ్రేక్!

- పార్టీ కార్యాలయంలో వందేమాతరం ఆలాపన.. ఇక ఆపాలని సైగలు: బీజేపీ ఆరోపణ
- ఖర్గేకు కుర్చీ కోసమే ఆ సైగలు: కాంగ్రెస్ సమర్థన

03



## దేశంలో ఎక్కడా సన్నబియ్యం పంపిణీ లేదు

- 89 లక్షల కార్డులను 2.80 కోట్లకు చేర్చాం
- బిఆర్ఎస్ నేతలు తప్పడు ప్రచారాలు మానాలి
- సంగారెడ్డి సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సంగారెడ్డి, ఆగస్టు 15 (మహాప్రభ)
తెలంగాణలో ఇస్తున్నట్టు దేశంలో ఎక్కాడా కూడా సన్నబియ్యం పంపిణీ జరగడం లేదని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సంగారెడ్డిలో నిర్వహించిన కొత్త స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. 3.42 కోట్ల మందికి రూ.14800 కోట్లతో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో 89 లక్షల రేషన్ కార్డులు ఉంటే.. వాటిని 2.80 కోట్లకు పెంచామని తెలిపారు. రేషన్ కార్డుల మంజూరు.. నిరంతర పక్రియ అని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీలోని నేతలు పదే పదే అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు.

-మిగతా 3 లో



## ఇండియాకు శుభాకాంక్షల వెల్లువ..

-ఇండిపెండెన్స్ డే విషెస్ చెప్పిన ప్రపంచ దేశాధినేతలు



**న్యూఢిల్లీ: ఆగస్టు 15 (మహాప్రభ)**
80వ స్వాతంత్ర్య దిన వేడుకల్ని ఇండియా శనివారం ఘనంగా జరుపుకొంది. ఈ సందర్భంగా ఇండియాకు ప్రపంచ దేశాలు, దేశాధినేతలు కూడా స్వతంత్ర్య దిన శుభాకాంక్షలు తెలిపారు. రష్యా, ఇజ్రాయెల్, సింగపూర్, అమెరికా, చైనా, నేపాల్, భూటాన్, మాల్దీవ్స్ సహా వివిధ దేశాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. అలాగే, రష్యా అధ్యక్షుడు పుతిన్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమాన్యుయెల్ మార్కోన్ వంటి దేశాధినేతలు ఇండియాకు విషెస్ చెప్పారు.ఇండియా, రష్యా మధ్య స్నేహం ఇలాగే కొనసాగుతుందనే విశ్వాసం ఉందని పుతిన్ ఆకాంక్షించారు. ఇండియా, ఇజ్రాయెల్ మధ్య సంబంధాలు మరింత బలోపేతం కావాలని ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్గోజ్ అన్నారు. సింగపూర్ అధ్యక్షుడు థర్మాన్ షణ్ముగరత్నం, నేపాల్ తరపున ప్రధాని బాలెంద్ర షా, మాల్దీవ్స్ అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు వంటి దేశాధినేతలు ఇండియాకు శుభాకాంక్షలు తెలిపారు.సోషల్ మీడియా వేదికగా తమ స్పందన తెలిపారు. వారికి ప్రధాని మోదీ కూడా ధన్యవాదాలు చెబుతూ బదులిస్తున్నారు. ఈ రోజు ఇండియాకు విషెస్ చెప్పిన కొందరు దేశాధినేతల సోషల్ మీడియా ఖాతాలివి.

## మునుపెన్నడూ లేనంత బలంగా భారత్ అమెరికా సంబంధాలు



**న్యూఢిల్లీ: ఆగస్టు 15 (మహాప్రభ)**
భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో శుభాకాంక్షలు తెలిపారు. భారత్–అమెరికా సంబంధాలు మునుపెన్నడూ లేనంత బలంగా ఉన్నాయని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ , ప్రధాని నరేంద్ర మోదీ మధ్య ఉన్న వ్యక్తిగత సాన్నిహిత్యమే ఇందుకు కారణమని చెప్పారు.రక్షణ, ఇంధన భద్రత, కీలక ఖనిజాలు, కృత్రిమ మేధ, అంతరిక్షం, వాణిజ్య రంగాల్లో ఇరుదేశాల సహకారం మరింత విస్తరిస్తోందని తెలిపారు. భారత్, అమెరికా ప్రజల మధ్య ఉన్న స్నేహం.. ద్వైపాక్షిక భాగస్వామ్యానికి పునాదిగా నిలుస్తోందని రూబియో పేర్కొన్నారు. ఈ భాగస్వామ్యం కేవలం రెండు దేశాల ప్రయోజనాలకే పరిమితం కాదని, అంతకు మించి విస్తరించి ఉందని స్పష్టంచేశారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఢిల్లీతో పరస్పర సహకారానికి వాషింగ్టన్ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు.


## ఒలంపిక్స్‌లో ప్రతి క్రీడలో భారత భాగస్వామ్యం ఉండాల్సిందే

-ఎర్రకోటపై నుంచి క్రీడాకారులకు ప్రధాని మోడీ పిలుపు



**న్యూఢిల్లీ ఆగస్టు 15 (మహాప్రభ)**
స్వాతంత్య్ర వేడుకల్లో భాగంగా ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ భారత క్రీడా రంగానికి ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని నిర్దేశించారు. 2036లో జరిగే ఒలింపిక్స్‌లో ప్రతి క్రీడలో భారత భాగస్వామ్యం ఉండేలా చూసుకోవాలన్నారు. ఇందులో భాగంగా ప్రతిభ ఉన్న వారిని గుర్తించి, వారికి మెరుగైన శిక్షణ, సౌకర్యాలు అందించేందుకు జాతీయస్థాయిలో టాలెంట్ ఐడెంటిఫికేషన్ ప్రోగ్రామ్‌ను ప్రకటించారు. క్రీడా ప్రపంచంలో భారత్ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటోంది. ప్రపంచవేదికలపై మన జాతీయ గీతాన్ని తరచూ వింటుంటాం. మన మువ్వన్నెల జెండా ఎగరవేయడం చూస్తున్నాం. టాప్స్(÷ుజీసణ!బి క్షపూతిఇ ఖనీటతిబీప ÷ూఇర!ప!) గొప్ప విజయాన్ని సాధించింది. ఖేలో ఇండియా గేమ్స్, యూనివర్సిటీ గేమ్స్, బీచ్ గేమ్స్, వింటర్ గేమ్స్, స్పోర్ట్స్ మెడిసిన్, స్పోర్ట్స్ న్యూట్రిషన్ ఇలా ఏ రంగంలోనైనా భారతదేశం వేగంగా దూసుకుపోతోంది. 2036లో ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు మనం కూడా పోటీపడుతున్నాం. 2030లో కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇస్తున్నాం. ఒలింపిక్స్‌లో దాదాపు 40 క్రీడాంశాలు, సుమారు 350 ఈవెంట్లు ఉంటాయి. అయితే చాలా క్రీడల్లో కనీస అర్హత సాధించలేక పోతున్నందున.. మూడింట రెండొంతుల గేమ్స్‌లో మనం పోటీ కూడా పడలేకపోతున్నాం. 2036లో మనం కనీసం మూడు వంతుల ఈవెంట్లలో పాల్గొనాలని నిర్ణయించుకున్నాం. టాలెంట్ హంట్‌తో దేశంలోని ప్రతిచోట నుంచి 5 నుంచి 15 ఏళ్ల వయసు గల ప్రతిభావంతులను గుర్తిస్తాం. వారు ప్రత్యేక శిక్షణ పొందుతారు‘ అని మోదీ వెల్లడించారు.

## వాహన కాలుష్యం సర్టిఫికేట్ చార్జీల పెంపు



**న్యూఢిల్లీ: ఆగస్టు 15 (మహాప్రభ)**
వాహన కాలుష్యం క్లియరెన్స్ సర్టిఫికేట్ ల చార్జీలను కర్నాటక ప్రభుత్వం పెంచింది. ద్విచక్రవాహనాలకు రూ.65నుంచి రూ.80కి, ఆటో రిక్షాలకు రూ.75 నుంచి 80కి పెంచింది. అదే విధంగా పెట్రోల్, LPG -CNGలతో నడిచే వాహనాల కాలుష్యం తనిఖీల చార్జీలను కూడా పెంచారు. రూ.115 నుంచి 150గా నిర్ణయించారు. డీజిల్ వాహనాలకు రూ.160 నుంచి 200కు పెంచారు. రాష్ట్రంలో క్రమం తప్పకుండా వాహనాల పొల్యూషన్ సర్టిఫికేట్ ల తనిఖీలు ఉంటాయని, పీయూసీ సర్టిఫికేట్‌ను చూపించడంలో విఫలమైతే మోటార్ వెహికల్స్ యాక్ట్ ప్రకారం జరిమానా విధిస్తామని అధికారులు తెలియజేశారు.

# ఇంటర్వ్యూల్లోనే 90 శాతం అవినీతి జరుగుతోంది..

### బాబా రాందేవ్ సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ: ఆగస్టు 15 (మహాప్రభ)**
విద్యార్థుల నిరసనలు, ప్రభుత్వ ఉద్యోగాల నియామక ప్రక్రియపై యోగా గురువు రామ్‌దేవ్ బాబా సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా పెరుగుతోన్న నిరసనలు, గందరగోళం లాంటివి విద్య, ఉపాధి వ్యవస్థల్లో ఉన్న తీవ్రమైన లోపాలను సూచిస్తున్నాయని అన్నారు. శనివారం పతంజలి యోగపీఠం లో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా రామ్‌దేవ్ మాట్లాడారు.పాఠశాలలు, కళాశాలల్లో ఇప్పటికీ కనీస సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు వీధుల్లోకి వస్తున్నారని బాబా రాందేవ్ అన్నారు. పేపర్ లీక్ ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని చెప్పారు. ఇంటర్వ్యూల సమయంలోనే 90 శాతం అవినీతి జరుగుతోందని వ్యాఖ్యానించారు. కులం, మతం, భావజాలం వంటి వాటి ఆధారంగా ఇంటర్వ్యూయర్స్ కొందరికి అనుకూలంగా వ్యవహరిస్తుండటంతో.. అర్హులైన అభ్యర్థులు నష్టపోతున్నారని చెప్పారు. ప్రజాగ్రహం మరిన్ని నిరసనలకు దారితీయక ముందే వ్యవస్థలను సరిదిద్దుకోవాలని సూచించారు. అవినీతి, అవకతవకల ఆరోపణలను తేలిగ్గా విస్మరించలేమని చెప్పారు. ఉన్న సమయాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. నిరసనల పేరిట అరాచకాన్ని, హింసను తాను సమర్థించనని రామ్‌దేవ్ బాబా పేర్కొన్నారు. అలాగే రాజకీయ పార్టీలకు సూచనలు చేశారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒకదాన్ని మరొకటి శత్రువులుగా భావించుకోకూడదన్నారు. ప్రభుత్వం, ప్రతిపక్షంతోపాటు భారత్‌లోని కులాలు వర్గాల మధ్య పరస్పరం గౌరవం ఉండాలని బాబా రాందేవ్ పిలుపునిచ్చారు. ఇటీవల నీట్ పేపర్ లీక్ వ్యవహారంతో దేశవ్యాప్తంగా విద్యార్థులు తీవ్ర నిరసనలు వ్యక్తం చేశారు. దాంతో ధర్మేంద్ర ప్రధాన్ విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. మరోవైపు ఝార్ఖండ్‌లో విద్యార్థులు ఆందోళన బాటపట్టారు. ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన గళం వినిపిస్తున్నారు.

# ఇండియాకు రానున్న బంగ్లాదేశ్ ప్రధాని..

### వచ్చే వారంలోనే పర్యటన



**న్యూఢిల్లీ: ఆగస్టు 15 (మహాప్రభ)**
బంగ్లాదేశ్ ప్రధాని తారిక్ రహమాన్ ఇండియాకు రానున్నారు. ఈ నెలలోనే ఆయన ఇండియాలో పర్యటించబోతున్నారు. దీనికి సంబంధించిన వివరాల్ని బంగ్లాదేశ్‌కు చెందిన ఒక మీడియా సంస్థ వెల్లడించింది. మీడియా కథనం ప్రకారం.. బంగ్లాదేశ్ ప్రధాని తారిక్ రహమాన్ వచ్చే వారం ఇండియాలో పర్యటిస్తారు. ఆయన ఆగష్టు 20–25 తేదీల మధ్య ఇండియాలో పర్యటిస్తారు. వీటిలో కచ్చితమైన తేదీల్ని ఇంకా ఖరారు చేయాల్సి ఉంది.ఆగష్టు 20, 21 తేదీల్లో లేదా ఆగష్టు 21, 22 తేదీల్లో ఆయన పర్యటన ఉండొచ్చు. ఈ పర్యటనలో రహమాన్.. ప్రధాని మోదీతో కూడా భేటీ అయ్యే అవకాశం ఉంది. ఇటీవలి పరిణామాల నేపథ్యంలో ఇండియా–బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. బంగ్లాలో హిందువులపై దాడి విషయంలో ఆ దేశంపై ఇండియా ఆగ్రహంగా ఉంది. ఇదే సమయంలో తమ మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఇండియా ఆశ్రయం ఇవ్వడంపై బంగ్లా వ్యతిరేకతతో ఉంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాల మధ్య సంబంధాల మెరుగు కోసం బంగ్లా ప్రధాని పర్యటన కీలక కానుంది. ఆయన పర్యటన సందర్భంగా ఇరు దేశాలకు సంబంధించిన అంశాలపై ద్వైపాక్షిక చర్చలు జరుగుతాయి. ప్రధానంగా షేక్ హసీనాను బంగ్లాదేశ్‌కు అప్పగించే అంశంపై రహమాన్ చర్చించే అవకాశం ఉంది. అయితే, పర్యటన షెడ్యూల్, ముఖ్యాంశాలు వంటివి ఇంకా ఖరారు కాలేదు. ఇక.. రహమాన్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇండియాలో పర్యటించనుండటం ఇదే తొలిసారి. ప్రస్తుతం బంగ్లాదేశ్ తీవ్ర విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఈ విషయంలో సాయం చేయాల్సిందిగా ఇటీవలే బంగ్లా.. భారత్‌ను కోరింది.

## 15 ఏండ్ల బాలుడికి 25 ఏండ్ల జైలుశిక్ష

పోక్సోకేసులో కోర్టు సంచలన తీర్పు



**లక్నో ఆగస్టు 15 (మహాప్రభ)**
ఉత్తర ప్రదేశ్‌లోని బలియాలో ఓ మైనర్ బాలుడికి పోక్సో కోర్టు 25 ఏండ్ల జైలుశిక్ష విధిస్తూ శనివారం సంచలన తీర్పు ఇచ్చింది. ప్రాసిక్యూషన్ వివరాల ప్రకారం.. 2023 జూలై 15న ఉదయం పఖ్రీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ గ్రామానికి చెందిన 13 ఏండ్ల బాలిక ఇంటి నుంచి బయటకు వెళ్లింది అదే సమయంలో దేవరియా జిల్లాలోని సేలంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మరో గ్రామానికి చెందిన మైనర్ బాలుడు ఆమెను మాయ మాటలతో ఆకర్షించి అపహరించాడు. దీంతో బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. ఈ కేసును విచారించిన పోక్సో కోర్టు బాలుడికి 15 ఏండ్లు వచ్చేదాకా గాజీపూర్‌లోని ప్రత్యేక బాలల గృహంలో ఉంచి చదువుకు సంబంధించిన ఏర్పాట్లను కల్పించాలని.. ఆ తర్వాత అతడిని మౌ జిల్లా జైలుకు తరలించి మిగిలిన శిక్షను అనుభవించేలా చేయాలని ఆదేశించింది.

## నేడు తెరుచుకోనున్న శబరిమల ఆలయం



**తిరువనంతపురం, ఆగస్టు 15 (మహాప్రభ)**
కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్ప ఆలయం ఆదివారం తెరుచుకోనుంది. చింగం మాస పూజల నిమిత్తం ఆలయాన్ని తెరుస్తున్నామని, భక్తులకు సౌకర్యాలు కలిపించేందుకు ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డ్ (టీడీబీ), కేఎస్‌ఆర్‌టీసీ తగిన ఏర్పాట్లు చేస్తున్నాయని అధికారులు తెలిపారు. ఆలయ పూజారి కందరారు బ్రహ్మదత్తన్ సమక్షంలో ఆలయ ప్రధాన పూజారి ప్రసాద్ ఇ.డి.ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఆలయాన్ని తెరుస్తారని టీడీబీ ఓ ప్రకటనలో తెలిపింది. మలయాళ నూతన సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకొని ఈనెల 17న ఉదయం 5 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పిస్తారు. చింగం మాస పూజలు ముగిశాక ఆగస్టు 21 రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసివేసి, తిరిగి ఓనం పండుగ పూజల కోసం ఈనెల 24న తెరుస్తారు.

# పాక్ ఉగ్రవాద సంస్థతో లింకులు

### -బెంగుళూరులో బెంగాల్ యువకుడి అరెస్ట్



**బెంగళూరు ఆగస్టు 15 (మహాప్రభ)**
బెంగళూరులో అనుమానాస్పద కార్యకలాపాలకు పాల్పడుతున్నాడనే ఆరోపణలతో పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఓ 25 ఏళ్ల యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడికి ఉగ్రవాద సంస్థ తెహ్రీక్–ఇ–తాలిబాన్ పాకిస్థాన్‌తో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు రావడంతో దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పశ్చిమ బెంగాల్‌లోని ఉత్తర పరగణాల జిల్లాకు చెందిన అసపుల్ మల్లిక్ బెంగళూరులోని జిగణి పారిశ్రామిక ప్రాంతంలోని ఓ సంస్థలో భద్రతా సిబ్బందిగా పనిచేస్తున్నాడు. బొమ్మసంద్ర పారిశ్రామిక ప్రాంతంలో గస్తీ నిర్వహిస్తుండగా, పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఒక వ్యక్తి అనుమానాస్పద కార్యకలాపాల గురించి పోలీసులకు సమాచారం అందింది. దీంతో మల్లిక్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. ÷ాకిస్థాన్ సైన్యం ముస్లింలపై దాడులకు పాల్పడుతోందనే భావనతో తాను ఆగ్రహానికి గురైనట్లు మల్లిక్ చెప్పినట్లు పోలీసులు పేర్కొన్నారు. అదే సమయంలో, ఇజ్రాయెల్–పాలస్తీనా వివాదంలో పాకిస్థాన్ వైఖరిపైనా అతడు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు పోలీసులు తెలిపారు. భారతదేశంలో ముస్లింలకు ఇబ్బందులు ఎదురైతే ప్రతీకారం తీర్చుకోవాలని అతడిని ప్రేరేపించినట్లు కూడా పోలీసులు అనుమానిస్తున్నారు. ÷ిస్‌బుక్ ద్వారా అగానిస్థాన్‌కు చెందిన ఇమ్రాన్ హైదర్ అనే వ్యక్తితో మల్లిక్ పరిచయం పెంచుకున్నట్లు వెల్లడైంది. అఎగాన్‌కు చెందిన టీటీపీ ఉగ్రసంస్థ హ్యాండ్లర్లతో అతడు తరచూ సంప్రదింపులు జరుపుతున్నట్టు తేలింది. భారత్, పాకిస్థాన్‌లో దాడులకు వారు ప్రణాళికలు రచించినట్టు తెలుస్తోంది. అఎ÷–గాన్‌కు వెళ్లి ఉగ్రసంస్థలో చేరడానికి కూడా అతడు సిద్ధమవుతున్నట్టు పోలీసులు గుర్తించారు.

# ఎర్రకోటపై తొలిసారి ప్రతిధ్వనించిన వందేమాతర గీతం



**న్యూఢిల్లీ: ఆగస్టు 15 (మహాప్రభ)**
చరిత్రాత్మక ఘటన చోటుచేసుకున్నది. వందేమాతర గేయాన్ని ఎర్రకోట వద్ద ఆలపించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఇవాళ పూర్తి స్థాయిలో ఆ గీతాన్ని పాడారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆ గేయాన్ని పాడడం ఇదే మొదటిసారి. వందేమాతరం గీతాన్ని రాసి 150 ఏళ్లు పూర్తి అవుతోంది. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఈ గేయం కీలక పాత్ర పోషించింది. దేశ ప్రజల్లో ఆ పాట జాగృతి నింపింది. ప్రధాని మోదీ జాతీయ పతాకాన్ని ఎగురవేసిన తర్వాత ఎర్రకోటపై వందేమాతర గీతం ప్రతిధ్వనించింది. తొలుత 21 గన్ సెల్యూట్ చేశారు. 1721 ఫీల్డ్ బ్యాటరీ సెర్మోనియల్ గ్రూపు ఈ సెల్యూట్ నిర్వహించారు. 105 ఎంఎం లైట్ ఫీల్డ్ గన్స్ వాడారు. ఆర్మీ బ్యాండ్ ద్వారా వందేమాతరాన్ని ఆలపించారు. ఎర్రకోట వేదికపై రెండు ఎంఐ–17 హెలికాప్టర్లు పూలవర్షం కురిపించాయి. ఓ హెలికాప్టర్ జాతీయ పతాకాన్ని మోసుకెళ్లింది. మరో హెలికాప్టర్ వందేమాతరం గీతం రాసిన జెండాను తీసుకెళ్లింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటిసారి వందేమాతరం గీతాన్ని ఎర్రకోట వద్ద ఆలపించారు.

# బడి బాగు చేయ్యండి

**-కాక్రోచ్ జనతా పార్టీ కొత్త ఉద్యమం షురూ**
**-94 వేల ప్రభుత్వ పాఠశాలలు మూసివేత**
**-త్వరలో ఆసుపత్రులపై ఉద్యమం చేపడతాం**
**-సిజెపి చీఫ్ అభిజీత్ దీప్కే వెల్లడి**



ముంబై:
మహారాష్ట్ర, హింగోలి జిల్లాలోని తన స్వగ్రామం సంతుక్ పింప్రి నుంచి స్కూల్ ఠీక్ కరో అనే ఉద్యమాన్ని కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే శనివారం ప్రారంభించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పేద విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజులకు పరిమితి విధించాలని కూడా డిమాండ్ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సంతుక్ పింప్రిలో జెండా ఎగురవేసే కార్యక్రమంలో పాల్గొన్న దీప్కే అక్కడి జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేదా అని తనిఖీ చేయడానికి చెక్ లిస్ట్ ఫామ్‌ను తయారు చేశామని, మహారాష్ట్రతో పాటు దేశవ్యాప్తంగా పాఠశాలల నుంచి సమాచారం సేకరించి సంకలనం చేస్తామని చెప్పారు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా 94 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని ఆరోపించారు. కొత్త పాఠశాలలు తెరవాల్సిన చోట ఉన్నవాటిని మూసివేస్తే దేశం ఎలా బలపడుతుందని ప్రశ్నించారు. ప్రైవేట్ పాఠశాలలకు మేలు చేయడం కోసమే ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో లక్ష నుంచి లక్షా యాభై వేల రూపాయల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని, పేద పిల్లలు ఎలా చదువుకుంటారని ప్రశ్నించారు. కాబట్టి ప్రైవేట్ పాఠశాలల ఫీజులకు పరిమితి విధించాలని డిమాండ్ చేశారు. సమాన అవకాశాలు లభించే వరకు దేశం అభివృద్ధి చెందుతోందని చెప్పలేమన్నారు. కొన్ని చోట్ల పాఠశాలలకు చేరుకోవడానికి కూడా మంచి రోడ్లు లేవని విద్యార్థులు చెబుతున్నారని అన్నారు. గ్రామీణ పిల్లలు ఇప్పటికీ కిలోమీటర్ల దూరం నడిచి పాఠశాలకు వెళ్తున్నారని, అక్కడ తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస సదుపాయాలు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రు ల్లోనూ పరిస్థితులు దారుణంగా ఉన్నాయని దీప్కే అన్నారు. రోగులు నేలపై పడుకుంటున్నారని, సిటీ స్కాన్ కోసం వారాల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని తెలిపారు. దీనిపై కూడా త్వరలో ఉద్యమం చేపట్టనున్నామన్నారు. దేశ రాజకీయాలను పట్టణాలకే పరిమితం కానివ్వమని, గ్రామీణ యువత కీలక పాత్ర పోషించడమే లక్ష్యంగా సిజేపీ పనిచేస్తుందని చెప్పారు. కొత్త పార్లమెంటు భవనం, ప్రధానమంత్రి నివాసం నిర్మించుకున్నాం కానీ గ్రామాల్లో పాఠశాలలు ఎందుకు నిర్మించలేకపోతున్నామని ప్రశ్నించారు. రైతులు, కార్మికుల పిల్లలను దేశ భవిష్యత్తుగా భావించడం లేదా అని అడిగారు.

## కళ్యాణలక్ష్మి రద్దుకు కాంగ్రెస్ కుట్ర

మొదటి తరువాయి

ఆరోపించారు. తెలంగాణకు వచ్చిన ప్రతిసారీ ప్రధాని మోడీ సైతం రాష్ట్రం ఏఐసీసీకి ఏటీఎంగా మారిందని వ్యాఖ్యానించారని గుర్తుచేశారు. అవినీతిపై మాట్లాడుతున్న కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో లేదా రాజకీయ వేదికలపై అవినీతి ఆరోపణలు చేయడం వల్ల ప్రజలకు ప్రయోజనం లేదన్నారు. ఆరోపణల్లో వాస్తవం ఉంటే కేంద్ర దర్యాప్తు సంస్థలు నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిజాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై గతంలో ఈడీ దాడులు నిర్వహించిందని కేటీఆర్ గుర్తు చేశారు. ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకున్నారో, విచారణ ఎక్కడికి చేరిందో ప్రజలకు స్పష్టత లేదన్నారు. పేదవాడు ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం నుంచి రూ.ఐదు లక్షలు లేదా రూ.ఆరు లక్షల సాయం పొందాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వం వందలాది నిబంధనలు, షరతులు విధిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు రూ.వేల కోట్ల అవినీతికి పాల్పడుతున్నారన్న ఆరోపణలు సొంత పార్టీ ఎమ్మెల్యేల నుంచే వస్తున్నాయని అన్నారు. సామాన్యుడి అవసరాలను పట్టించుకోకుండా, అధికారంలో ఉన్నవారి ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడం ప్రజా పాలన కాదన్నారు.

కుటుంబం కోసమే పనిచేస్తున్న రేవంత్‌రెడ్డి

రోజుకు 18 గంటలు పనిచేస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపదేపదే చెప్తున్నారనీ, ఆయన పనిచేస్తున్నది రాష్ట్రం కోసం కాదని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. కుటుంబ సభ్యులు, అన్నదమ్ములు, బావమరుదులు, అల్లుడికి భూములు, కాంట్రాక్టులు, నిధులు దోచిపెట్టేందుకే పనిచేస్తున్నారని ఆరోపించారు. ఎనుముల తిరుపతిరెడ్డి, కొండల్‌రెడ్డి తదితరులకుభూములు ఎలా సమకూర్చాలి, వారికి ఎలా సంపద దోచిపెట్టాలి, కుటుంబ సభ్యులు, బంధువులు, అనుచరులకు ఎలా ప్రయోజనాలు కల్పించాలి అన్నదానిపైనే సీఎం దృష్టి ఉందన్నారు. ఎవరి ప్రయోజనాలు కాపాడుతున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణలో అవినీతి, ప్రజా సంక్షేమం, ప్రభుత్వ పథకాలు, యువత హక్కులు వంటి అన్ని అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను సమీక్షించుకోవాలని సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు, గతంలో అమల్లో ఉన్న సంక్షేమ పథకాలను కొనసాగించాలనీ, అవినీతి ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాజకీయ, కుటుంబ ప్రయోజనాలకు పాలనను పరిమితం చేస్తే ప్రజలు తగిన సమయంలో సమాధానం చెప్తారని కేటీఆర్ హెచ్చరించారు.

## కేసీఆర్..సాగుపై చర్చకు సిద్ధమా?

మొదటి తరువాయి

శనివారం సంగారెడ్డిలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్స్ లో నిర్వహించిన సభలో లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డు కేవలం ఒక కాగితం కాదని, పేదల ఆకలి తీర్చే ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు. పేదలకు నిత్యావసర సరుకులు అందించేందుకు రేషన్ షాపులను ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏ ఒక్క పేదవాడు ఆకలితో అలమటించకూడదన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ కార్యక్రమాలపై ప్రతిపక్షాలు మాట్లాడుతున్నాయని, పేదల సంక్షేమం కోసం గతంలో వారు ఏం చేశారో ప్రజలు ఆలోచించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంటు ఉండదని గతంలో విమర్శలు చేసిన వారు ఇప్పుడు వాస్తవాలను చూడాలని హితవు పలికారు. రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. సన్నధాన్యానికి రూ.500 బోనస్, రైతు భరోసా రూ.12 వేల చొప్పున రూ.36 వేల కోట్లను70 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.21 వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నివేదికల్లో అతి తక్కువ అప్పుల్లో తెలంగాణ రైతాంగం అని చెప్పింది వాస్తవం కాదా..? బీజేపీ నాయకులు అది చదువుకుంటే కండ్లకు కట్టినట్టు కనిపిస్తుంది కదా? అని ఎద్దేవా చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ వాళ్లను నేను అడుగుతున్న.. మోడీ పన్నెండేండ్లు .. రాష్ట్రంలో కేసీఆర్ పదేండ్లు అధికారంలో ఉండి పేదవాడికి సన్నబియ్యం ఇయ్యాలని, చంటి పిల్లలకు బుక్కెడు బువ్వ పెట్టాలని ఏనాడైన ఆలోచించారా? అని ప్రశ్నించారు.

## బలపడుతున్న ఎల్ నినో

మొదటి తరువాయి

వాతావరణ సరళులు ఇప్పటికే ఎల్ నినో ప్రభావానికి స్పష్టమైన సంకేతాలను చూపుతున్నాయి. మధ్య, తూర్పు పసిఫిక్ మహాసముద్రంలో వర్షపాతం పెరిగింది. అయితే ఇండోనేషియా వంటి ప్రాంతాలు సాధారణం కంటే పొడి పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. ఎల్ నినో మరొక లక్షణమైన ఉష్ణమండల ప్రాంతాల్లో గాలుల తీరులో మార్పులు కూడా మరింత స్పష్టంగా మారాయి. ఎన్‌వోఏఏ, అంతర్జాతీయ అంచనా సంస్థలు ఉపయోగించే వాతావరణ నమూనాలు ఈ ఘటన 2026 చివరివరకు బలపడటం కొనసాగే అవకాశం ఉన్నదని సూచిస్తున్నాయి. 1950లో ఆధునిక పరిశీలనలు ప్రారంభమైనప్పటి నుంచి నమోదైన అత్యంత బలమైన ఎల్ నినోల్లో కొన్నింటితో పోటీపడే లేదా వాటిని మించిపోయేలా ప్రస్తుత ఎల్ నినో ఒక చారిత్రాత్మక ఘటనగా మారడానికి 69 శాతం అవకాశం ఉన్నదని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. అదేగనుక జరిగితే ప్రపంచవ్యాప్తంగా వాతావరణ సరళిపై గణనీయమైన ప్రభావాన్ని చూపిన ప్రధాన ఎల్ నినో ఘట్టాల సరసన ఈ ఘటన నిలుస్తుంది. ప్రపంచవ్యాప్తంగా వాతావరణ నిపుణులు, ముఖ్యంగా ఎల్ నినో రుతుపవనాల వర్షపాతం, ఉష్ణోగ్రతలను ప్రభావితం చేసే దేశాల్లో, ఈ పరిణామాన్ని నిశితంగా పరిశీలిస్తున్నారు. సెప్టెంబర్‌లో తదుపరి సమాచారం వెలువడే అవకాశం ఉన్నది.

# వికసిత్ భారత్ కోసం సప్తధార విజన్

**o రానున్న 5-7 ఏండ్లలో కీలక లక్ష్యాల సాధనపై మోడీ దృష్టి**
**o ఆత్మనిర్భర్ భారత్‌తో విదేశీ ఆధారితతకు ముగింపు పలకాలి**
**o కోటి మంది యువతకు ఏఐ నైపుణ్యాల శిక్షణ ప్రకటించిన ప్రధాని**
**o సప్తధార విజన్‌తో టెక్నాలజీ, ఆవిష్కరణలకు పెద్దపీట**
**o సెమీకండక్టర్, అణుశక్తి రంగాల్లో స్వావలంబన దిశగా అడుగులు**
**o మహిళా రిజర్వేషన్ బిల్లు అమలుకు అన్ని పార్టీల మద్దతు కోరిన మోడీ**
**o స్టార్టప్‌లు, క్వాంటమ్ టెక్నాలజీ, స్పేస్ రంగాల్లో యువతకు కొత్త అవకాశాలు**
**o దేశ అభివృద్ధికి యువశక్తే అతిపెద్ద లబ్ధిదారులు**
**o ఎర్రకోట వేదికగా స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో అభివృద్ధి మంత్రం**



న్యూఢిల్లీ బ్యూరో
దేశంలో రానున్న 5-7 ఏండ్లలో లక్ష్యాలు పూర్తి చేయాల్సి ఉందని, ఆ లక్ష్యాల సాధనకు సంస్కరణలు మరింత వేగం చేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా ప్రధాని మోడీ వరుసగా 13వ సారి జాతీయ జెండాను ఎగురవేశారు. ఆ తరువాత ఎర్రకోటపై వందేమాతర గేయాన్ని వినిపించారు. ఆర్మీ బ్యాండ్‌తో వందేమాతరాన్ని ఆలపించారు. ఎర్రకోట వేదికపై రెండు ఎంఐ-17 హెలికాప్టర్లు పూలవర్షం కురిపించాయి. ఓ హెలికాప్టర్ జాతీయ పతాకాన్ని మోసుకెళ్లింది. మరో హెలికాప్టర్ వందేమాతరం గేయం రాసిన జెండాను తీసుకెళ్లింది. దేశానికి స్వాతంత్ర్య వచ్చిన తరువాత మొదటిసారి పూర్తిగా వందేమాతరం గేయాన్ని ఎర్రకోట వద్ద ఆలపించారు. అనంతరం దేశప్రజలను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగించారు.

దేశవ్యాప్తంగా 'వందేమాతరం' నినాదం మార్మోగుతోందని, ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం రెపరెపలాడుతోందని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గత 12 ఏండ్లలో దేశం అనేక రంగాల్లో గణనీయమైన మార్పును సాధించిందని చెప్పారు. గత 5-7 దశాబ్దాల్లో సాధించలేక పోయిన లక్ష్యాలను రానున్న 5-7 ఏండ్లలో పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆలోచనా విధానంలోనూ, లక్ష్యాల సాధనలోనూ సంస్కరణలు చేపట్టాల్సిన సమయం వచ్చిందని వివరించారు. 2047 నాటికి 'వికసిత్ భారత్'ను నిర్మించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. 140 కోట్ల మంది భారతీయుల సంకల్పం, సామర్థ్యమే దేశానికి అతిపెద్ద బలమని అన్నారు. కరోనా మహమ్మారి, యుద్ధాలు, అంతర్జాతీయ అనిశ్చితి వంటి అనేక సవాళ్లు ఎదురైనా భారత్ తన అభివృద్ధి ప్రయాణాన్ని కొనసాగించిందని మోడీ తెలిపారు. ఒకప్పుడు 'ఫ్రాజైల్ ఫైవ్' దేశాల్లో ఒకటిగా ఉన్న భారత్ ఇప్పుడు ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని అన్నారు. ?డీలిమిటేషన్‌తో లింకున్న మహిళా రిజర్వేషన్ బిల్లును పాస్ చేసేలా మద్దతు ఇవ్వాలనీ, ఆ తరువాత ఆ అంశంలో క్రెడిట్ తీసుకోవాలని ప్రతిపక్షాలను ప్రధాని మోడీ కోరారు. రాజ్యాంగ సవరణకు ఆమోదం తెలిపి, రాజకీయ పార్టీలు దానికి క్రెడిట్ తీసుకోవచ్చు అన్నారు. అసెంబ్లీలు, లోక్‌సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేసి మహిళలను గౌరవించాలన్నారు.

కోటి మంది యువతకు ఏఐ స్కిల్స్

వికసిత్ భారత్ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాల్సి ఉందని ప్రధాని మోడీ అన్నారు. దేశ అభివృద్ధికి యువతే అతిపెద్ద లబ్ధిదారులుగా నిలుస్తారని వివరించారు. వికసిత్ భారత్ కోసం సప్తధార ప్రణాళికను ప్రధాని మోడీ ప్రకటించారు. స్టార్టప్‌లు, ఆవిష్కరణలు, సాంకేతిక రంగాల్లో యువతకు మరిన్ని అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. "భారత్‌లో ప్రస్తుతం సుమారు రెండున్నర లక్షల స్టార్టప్‌లు ఉన్నాయి. ఇటీవల తమ ప్రభుత్వం ఏఐ ఇంపాక్ట్ సదస్సును నిర్వహించింది. ఏఐ పరిధి చాలా త్వరగా విస్తరిస్తోంది. ఎర్రకోట నుంచి దేశ యువతకు ఓ ప్రకటన చేస్తున్నాను. రాబోయే సంవత్సర కాలంలో దేశంలోని కోటి మంది యువతకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో నైపుణ్యాన్ని నేర్పించనున్నాం. ఏఐ ప్రపంచంలో ఆ యువతను బలోపేతం చేయనున్నాం. సప్త ధార విజన్‌లో భాగంగా టెక్నాలజీ, ఇన్నోవేషన్‌ను మూడో శక్తిగా పరిగణిస్తున్నాం. ఏఐ, క్వాంటమ్ టెక్నాలజీ, స్పేస్, రోబోటిక్స్, డేటా సెంటర్ల రంగం వేగంగా విస్తరిస్తోంది. కొత్త అవకాశాలను అందిపుచ్చుకునేందుకు యువతకు ట్రైనింగ్ ఇవ్వనున్నాం" అని అన్నారు.

'ఆత్మనిర్భర్ భారత్' కీలకం

దేశం స్వయం సమృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోడీ అన్నారు. ఇతర దేశాలపై ఆధారపడకుండా సొంత సామర్థ్యాలను పెంచుకోవడం, జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడంతో 'ఆత్మనిర్భర్ భారత్' నిర్మాణం సాధ్యమవుతుందని వివరించారు. భారత్ ఇతర దేశాలపై ఆధారపడే పరిస్థితి నుంచి బయటపడాలని మోడీ స్పష్టం చేశారు. 'మేకిన్ ఇండియా', 'స్వదేశీ', 'లోకల్ ఫర్ లోకల్' కార్యక్రమాలకు ప్రజలు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ సదుపాయాన్ని అందిస్తున్నట్లు ప్రకటించారు.

సెమీకండక్టర్ రంగంలో స్వావలంబనకు అడుగులు

సెమీకండక్టర్ రంగంలో స్వావలంబన సాధించేందుకు భారత్ కీలక అడుగులు వేస్తోందని ప్రధాని మోడీ చెప్పారు. ఇప్పటికే మూడు సెమీకండక్టర్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు ప్రారంభమయ్యాయని తెలిపారు. దేశ ఇంధన భద్రతకు అణుశక్తి కీలకమని పేర్కొన్నారు. 2047 నాటికి 100 గిగావాట్ల అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. 2014 నుంచి దాదాపు 40 దేశాలతో భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు, వాణిజ్య భాగస్వామ్యాలు కుదుర్చుకుందని తెలిపారు. ఇటీవల కుదిరిన వాణిజ్య ఒప్పందాలతో దేశీయ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు భారీ అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. గత 12 ఏండ్లలో రక్షణ ఉత్పత్తి దాదాపు నాలుగు రెట్లు పెరిగిందని, ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తి దాదాపు ఐదు రెట్లు పెరిగిందని తెలిపారు. ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలోనూ భారీ వృద్ధి సాధించామని చెప్పారు.

# నీటి హక్కుల విషయంలో రాజీపడేదే లేదు

మొదటి తరువాయి

సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్ స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన ముఖ్యమంత్రి... రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. తమ 32 నెలల పరిపాలనలోసాధించిన విజయాలు, అమలు చేసిన పథకాలు, వాటి ఫలితాలను ఆయన సోదాహరణంగా ఏకరువు పెట్టారు. 2025-26లో రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,932 (దేశ తలసరి ఆదాయం కంటే 91 శాతం అధికం)గా ఉండటాన్ని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలమని ఆయన అభివర్ణించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు వ్యవసాయం, రైతు సంక్షేమానికి దాదాపు 1.70 లక్షల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. వరి సాగు, విస్తీర్ణంలో దేశంలోనే రాష్ట్రం నెంబర్ వన్ గా నిలిచిందంటూ హర్షం వ్యక్తం చేశారు. గత యాసంగిలో 81.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్టు చెప్పారు.

విద్యాసూచీలో 18వ స్థానం విద్యారంగంలో తమ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు స్పష్టమైన ఫలితాలనిచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ లో తెలంగాణ 28వ స్థానం నుంచి 18వ స్థానానికి చేరిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో వందకుపైగా తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణమే లక్ష్యమని చెప్పారు. వీటిలో ఇప్పటికే 105 స్కూళ్లను మంజూరు చేశామనీ, 84 బడులకు అనుమతులిచ్చామని వివరించారు. ప్రతీ నియోజకవర్గంలో ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను నిర్మిస్తున్నట్టు తెలిపారు. ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించామనీ, డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 212 శాతం పెంచామని గుర్తు చేశారు. దాదాపు 22 లక్షల మంది పిల్లలకు అల్పాహారం, పాలు, పోషకాహారం అందిస్తున్నట్టు తెలిపారు. జూనియర్ కాలేజీల్లో సైతం మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నట్టు వివరించారు. 11 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయిబర్స్ మెంట్ ను వారి ఖాతాల్లోనే నేరుగా జమ చేసే విధానాన్ని అమల్లోకి తెచ్చామని చెప్పారు.

ఆ మాణిక్యాల కోసం సీఎం కప్

గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను ప్రపంచస్థాయికి తీసుకెళ్లే క్రీడా విధానాన్ని అమలు చేస్తున్నామని సీఎం ఈ సందర్భంగా తెలిపారు. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీతోపాటు గచ్చిబౌలిలో స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్ ను ఏర్పాటు చేశామని అన్నారు. మట్టిలోని మాణిక్యాలను వెలికి తీసేందుకే సీఎం కప్ ను నిర్వహించినట్టు వివరించారు. త్వరలో తెలంగాణ వేదికగా 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్ -2026'ను నిర్వహించబోతున్నట్టు సీఎం ప్రకటించారు. యువతకు విద్యతో పాటు నైపుణ్య కోర్సుల్లో శిక్షణను అందిస్తూ ఉద్యోగవకాశాలను పెంచామని అన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఇప్పటికే 72 వేల ఉద్యోగాలను భర్తీ చేశామనీ, టీజీపీఎస్సీ ద్వారా 456, పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు ద్వారా 7,435 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు ఇచ్చామని తెలిపారు. నోటిఫికేషన్లు ఇచ్చే బాధ్యత తమదనీ, చదువుకుని ఉద్యోగాలు దక్కించుకోవాల్సిన బాధ్యత యువతదని సూచించారు. ఇతర వ్యాపకాల వైపు మళ్లకుండా పరీక్షలకు సిద్ధపడాలని విద్యార్థులను కోరారు.

వెల్లువలా పెట్టుబడులు... ?

టీజీఐపాస్ ద్వారా ఇప్పటికే రూ.1.29 లక్షల పెట్టుబడులు సాధించామనీ, వీటితో 78 వేలకు పైగా ఉద్యోగవకాశాలు రాబోతున్నాయని సీఎం తెలిపారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ -2025లో రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదిరినట్టు చెప్పారు. 2025-26లో ఐటీ ఎగుమతులు రూ.3.97 లక్షల కోట్లకు చేరాయనీ, ప్రత్యక్ష ఐటీ ఉద్యోగాలు 12.14 లక్షలకు పెరిగాయని తెలిపారు. హైదరాబాద్ లో ఇప్పటికే 355కు పైగా గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు ఉన్నాయనీ, 2026లో కొత్తగా 40 సెంటర్లు వచ్చాయని తెలిపారు. దీంతో రాష్ట్రం పెట్టుబడులకు చిరునామాగా మారుతున్నదని సీఎం హర్షం వ్యక్తం చేశారు.

2034 నాటికి కోటి మంది మహిళలు కోటీశ్వరులు

2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తున్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆ దిశగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, రూ.500కే గ్యాస్ సిలిండర్, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ తదితర పథకాలు, ఆర్థిక సాయాల కోసం వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్టు తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ.60,487 కోట్ల రుణాలను అందించామన్నారు. వడ్డీ లేని రుణాల కింద రూ.1,900 కోట్ల రాయితీని విడుదల చేసినట్టు తెలిపారు. మహిళలను పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ఆర్టీసీ బస్సులకు యజమానులుగా మార్చామన్నారు.

## వందేమాతరానికి ఖర్గే, సోనియా బ్రేక్!

**-పార్టీ కార్యాలయంలో వందేమాతరం ఆలాపన.. ఇక ఆపాలని సైగలు: బీజేపీ ఆరోపణ**
**-ఖర్గేకు కుర్చీ కోసమే ఆ సైగలు: కాంగ్రెస్ సమర్థన**



న్యూఢిల్లీ:
శనివార మిక్కడ కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో పంద్రాగస్టు వేడుకల్లో వందేమాతరం పూర్తి గీతం ఆలపించినప్పుడు కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ సైగలు చేసినట్లు కనిపించిన వీడియో వైరల్ అయింది. దీనిపై బీజేపీ ఆరోపణలు చేసింది. కాంగ్రెస్ స్పందించింది. వీడియోలో వందేమాతరం ఆలాపన కొనసాగుతుండగా సోనియా గాంధీ, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చుట్టూ ఉన్నవారి వైపు చేతిసైగలు చేస్తున్నట్లు కనిపించారు. రాహుల్ గాంధీ కూడా అలాంటి సైగ చేసినట్లు కనిపించారు. బీజేపీ వీడియోను పంచుకుని సోనియా గాంధీ పూర్తి వందేమాతరం ఆలాపనను ఆపాలని అడిగారని ఆరోపించింది. ఓటు బ్యాంక్ రాజకీయం కోసం ఇలా చేశారని బీజేపీ నాయకులు విమర్శించారు. ఈ ఆరోపణలను కాంగ్రెస్ ఖండించింది. దీనిపై పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ మాట్లాడుతూ ఇందిరా భవన్ లో వందేమాతరం పూర్తి గీతం ఆలపించారు. దాన్ని ఆపడానికి ఎలాంటి ప్రయత్నం జరగలేదు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే చాలా సేపు నిలబడి ఉన్నందున సోనియా గాంధీ ఆయనకు కుర్చీ తీసుకురావాలని అడిగారు. ఆ సైగలకు వందేమాతరంతో ఎలాంటి సంబంధం లేదు. సోనియా గాంధీ కూడా గీతం ఆలపిస్తూనే ఉన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత అశోక్ గెహ్లాట్ మాట్లాడుతూ ఇందులో ఎలాంటి వివాదం లేదు. పార్టీ సంప్రదాయం ప్రకారం గతంలో మొదటి రెండు చరణాలు మాత్రమే ఆలపించేవారు. అయితే ఈసారి పూర్తి గీతం ఆలపించారు అని తెలిపారు.

## దేశంలో ఎక్కడా సన్నబియ్యం పంపిణీ లేదు

మొదటి తరువాయి

మేడిగడ్డ, సుందిళ్ల నుంచి చుక్క నీరు తీసుకోకుండా దేశంలోనే ఎక్కువ ధాన్యాన్ని తెలంగాణలో పండించామన్నారు. వరి కొనుగోళ్లలో రూ.90 వేల కోట్లు.. రైతుల ఖాతాల్లో వేశామని అన్నారు. ఈరోజు సంగారెడ్డి చరిత్రలోనే కాదు, తెలంగాణ చరిత్రలోనే ప్రత్యేకమైన రోజుగా నిలిచిపోనుందన్నారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు రేషన్ కార్డులు ఇవ్వలేదని మంత్రి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నిరుపేదలకు రేషన్ కార్డుల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిందని వెల్లడించారు. కొత్తగా 16 లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చామని అన్నారు. ఃఖా హయాంలో రేషన్ కింద దొడ్డు బియ్యం ఇచ్చారని.. అప్పుడు ఆ బియ్యాన్ని ఎవరూ తినకుండా కిలో రూ.10కి అమ్ముకునే వారని తెలిపారు.

## వందేమాతరం ఆలపించని కేరళ

**-కేంద్రం ప్రోటోకాల్‌కు భిన్నంగా స్వాతంత్ర్య వేడుకలు**
**-స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేళ కేరళలో రాజకీయ వివాదం**
**-స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం కేవలం జన గణ మన గీతాన్ని ఆలపించిన ప్రభుత్వం**




**తిరువనంతపురం**
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కేరళలో రాజకీయ వివాదానికి దారి తీశాయి. జాతీయ గేయం 'వందేమాతరం' ఆలాపనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన కొత్త ప్రోటోకాల్‌కు భిన్నంగా కేరళ ప్రభుత్వం అధికారిక కార్యక్రమాన్ని నిర్వహించింది. శనివారం తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పిణరాయి విజయన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమం అనంతరం జన గణ మన గీతాన్ని ఆలపించారు. అయితే, ఈ అధికారిక రాష్ట్ర వేడుకలో వందేమాతరం గేయాన్ని మాత్రం ఆలపించలేదు. దీంతో ఈ విషయం రాజకీయంగా చర్చనీయాంశమైంది. అయితే, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముందే కేరళ ప్రభుత్వ వైఖరిపై ఆసక్తికర పరిణామాలు నెలకొన్నాయి. కొద్ది రోజుల క్రితం, వందేమాతరం గేయాన్ని పూర్తి స్థాయిలో ఆలపిస్తారా? అని ప్రశ్నించగా, అందుకు సూటిగా సమాధానం ఇవ్వడానికి పిణరాయి నిరాకరించారు. 'వేచి చూడండి' అని సమాధానం ఇచ్చారు. అంతే కాదు, ఈ విషయంపై కాంగ్రెస్, యూడీఎఫ్ కు స్పష్టమైన వైఖరి ఉందని కూడా తెలిపారు. తీరా స్వాతంత్ర్య వేడుకల్లో వందేమాతరాన్ని పక్కనబెట్టడం రాజకీయంగా చర్చ నీయాంశమైంది. మరోవైపు, కేరళ విద్యాశాఖ కూడా రాష్ట్రంలోని పాఠశాలల్లో జెండా ఎగురవేసి కేవలం 'జనగణమన' పాడాలని ఆదేశించింది తప్ప, వందేమాతరం పాడాలని ఎలాంటి సూచనలు చేయలేదు. ఈ విస్మరణ రాష్ట్రంలో ఇప్పటికే రాజకీయ వివాదాన్ని రేకెత్తించింది.

# శెట్పల్లి విద్యార్థుల ప్రతిభకు అభినందన

-ఐఐఐటీ సీట్లు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం



**ఎల్లారెడ్డి, ఆగస్టు 15, (మహాప్రభ)**
శెట్పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఐఐఐటీ సీటు సాధించిన విద్యార్థులను ఆర్థిక ప్రోత్సాహకంతో పాటు బహుమతులతో సత్కరించారు. ఈ సందర్భంగా వేదిక సభ్యులు మాట్లాడుతూ.. విద్యార్థులు ఏకాగ్రత, క్రమశిక్షణతో చదివి ప్రతి సంవత్సరం పాఠశాల నుంచి ఐఐఐటీ సీట్లు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రతి సంవత్సరం ఇదే విధంగా ప్రోత్సహిస్తామని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి ఉద్యోగ విద్యావంతుల వేదిక తరఫున ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వేదిక సభ్యులు బంధరబోయిన రమేష్, అజయ్, అల్లూరి, సురేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో అంకితభావానికి గుర్తింపు

-పెద్దవంగర పోలీస్ స్టేషన్ రైటర్ సుంకరి ప్రశాంత్‌కు ఉత్తమ ప్రశంసా అవార్డు



**పెద్దవంగర ఆగస్టు 15 (మహాప్రభ)**
80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పెద్దవంగర పోలీస్ స్టేషన్ రైటర్ సుంకరి ప్రశాంత్ ఉత్తమ సేవలకు ప్రశంసా అవార్డును అందుకున్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో శనివారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయనకు ఈ గౌరవం లభించింది.
స్టేషన్ రైటర్‌గా విధులు నిర్వర్తిస్తూ అంకితభావం, బాధ్యతాయుత సేవలు, విధి పట్ల నిబద్ధత కనబరిచినందుకు ప్రశాంత్‌ను అధికారులు అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీశ్, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ చేతుల మీదుగా ఆయన ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది, బంధువులు, స్నేహితులు ప్రశాంత్‌ను అభినందించారు.
అదేవిధంగా ఆర్ఐ ఎండీ నజీముద్దీన్, వడ్డెకొత్తపల్లి ఆయుర్వేదిక్ వైద్యశాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవికుమార్, ఉత్తమ పశువైద్యాధికారిగా డాక్టర్ రాజశేఖర్ సైతం ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు అందుకున్నారు

## దేవరకొండ పట్టణంలోని మక్కా మసీద్ మరియు ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు



**దేవరకొండ ఆగస్టు 15( మహాప్రభ )**
దేవరకొండ మక్కా మసీద్ మరియు ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీముద్దీన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు వందనం చేసి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు, మత పెద్దలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం దేశభక్తి నినాదాలతో మసీద్, ఈద్గా ప్రాంగణం మార్మోగింది. మత సామరస్యం, దేశ సమైక్యత, సోదరభావం ప్రతి ఒక్కరిలో మరింత బలపడాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు ఎండి షబ్బీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి ఇలియాస్ పటేల్, మాజీ వైస్ చైర్మన్ ఎండి రాహత్ అలీ, సయ్యద్ మాజీద్ మౌలానా, ఎండి ఖదీర్ (సాలార్) ఎండి సలీం, సయ్యద్ దస్తగీర్, ఎస్ కే ఇలియాస్ బాబా, కౌన్సిలర్ ఎస్ కె నవీద్, ఎండి షబ్బీర్, ఎండి ముజీబ్, సయ్యద్ న్యామత్ షా, ఎండి షకిల్, ఎండి హమీద్, ఎండి సులేమాన్, గయాసోద్దీన్, అలీ మొద్దీన్, ఎండి షరీఫ్, ఎండి అజ్మత్, మోయిన్ పాషా, ఎండి జాకీర్, ఎండి మంజూర్, ఇక్రమ్

# ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరణ

-స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాల సాధనకు కృషి చేస్తామన్న కురుమ సాయిబాబా



**ఎల్లారెడ్డి, ఆగస్టు 15, (మహాప్రభ):**
80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కురుమ సాయిబాబా మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందన్నారు. ఎల్లారెడ్డి మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్, డైరెక్టర్లు, సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**దేవరకొండ ఆగస్టు 15( మహాప్రభ )**
భారతీయ జనతా పార్టీ దేవరకొండ మండల కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు నేనావత్ రాము నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకుర్ నరసింహ, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వినోద్ రాథోడ్ మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందని, వారి త్యాగాలను ప్రతి భారతీయుడు నిత్యం స్మరించుకోవాలని అన్నారు. దేశ సమగ్రత, ఐక్యత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశభక్తి, జాతీయ ఐక్యత, ప్రజాసేవా భావాలను ప్రతి ఒక్కరిలో పెంపొందించుకోవాలని, "దేశం ముందు -- మనం తర్వాత" అనే స్ఫూర్తితో ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా నాయకులు, మండల నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

-గాంధీ చౌక్, అంబేద్కర్ చౌరస్తా, శిశు మందిర్‌లో జాతీయ పతాకావిష్కరణ

**ఎల్లారెడ్డి, ఆగస్టు 15, (మహాప్రభ)**



80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్లారెడ్డి పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. గాంధీ చౌక్‌లో బీజేపీ నాయకులు జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డి శిశు మందిర్‌లో కూడా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో నాయకులు పాల్గొని విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమాల్లో బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులతో పాటు పట్టణ అధ్యక్షుడు ఏడీ రాజేష్, మండల అధ్యక్షుడు పెద్దేడ్ల నర్సింలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

దేశభక్తితో పాటు బాధ్యతను గుర్తుచేసిన వార్డు సభ్యుడు సంగమేశ్వర్ నీల



**ఎల్లారెడ్డి, ఆగస్టు 15, (మహాప్రభ):**
తిమ్మాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (వీరాా)లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనిల్, ఉపాధ్యాయ సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ సోని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యుడు సంగమేశ్వర్ నీల మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం అంటే కేవలం జెండా ఎగురవేయడం, దేశభక్తి నినాదాలు చేయడం మాత్రమే కాదని, మనకు లభించిన స్వేచ్ఛను బాధ్యతగా ఉపయోగించడమే నిజమైన దేశభక్తి అన్నారు. పిల్లలు మంచి విద్యతో పాటు ప్రశ్నించే ఆలోచన, క్రమశిక్షణ, ఇతరుల పట్ల గౌరవం పెంచుకోవాలని సూచించారు. 'మన ఊరు మారితేనే దేశం మారుతుంది.. పిల్లల భవిష్యత్తు బాగుంటేనే స్వాతంత్ర్యానికి నిజమైన అర్థం ఉంటుంది. దేశం మన కోసం ఏమి చేస్తుందనే దానికంటే, మనం దేశం కోసం ఏమి చేస్తున్నామనేదే ముఖ్యమైన ప్రశ్న" అని ఆయన అన్నారు. గ్రామ పరిశుభ్రత, విద్య, సామాజిక బాధ్యతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మమత, వార్డు సభ్యులు సంగమేశ్వర్ నీల, సుభాష్, యం రవీందర్, ప్రకాష్, పాఠశాల హెచ్‌ఎం అనిల్, దివ్య, అంగన్‌వాడీ సిబ్బంది గోదావరి, ఆశావర్కర్ మాధవి, ఎఫ్ ఎ సంగమేశ్వర్, గ్రామ పెద్దలు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# దేవరకొండలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

- జాతీయ జెండాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ ఆగస్టు 15( మహాప్రభ )**
80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవరకొండ నియోజకవర్గంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముందుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వందేమాతరం గీతాన్ని ఆలపించి, అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో, ఎంపీడీవో కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, చివరగా ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అధికారులతో కలిసి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ... భారతదేశానికి స్వాతంత్ర్యం ఒక్కరోజులో వచ్చినది కాదని, తరతరాలుగా సాగిన పోరాటాలు, త్యాగాలు, జైలు జీవితం, ప్రాణత్యాగాల ఫలితంగానే 1947 ఆగస్టు 15న దేశానికి స్వేచ్ఛ లభించిందని అన్నారు.
1857లో జరిగిన ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం నుంచి 1947 వరకు దాదాపు 90 ఏళ్లపాటు వివిధ దశల్లో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భారతీయులు పోరాడారని తెలిపారు. 1857లో మంగళ్ పాండే, రాణి లక్ష్మీబాయి, బహదూర్ షా జఫర్, తాంతియా తోపే వంటి వీరులు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాటానికి ప్రతీకలుగా నిలిచారని గుర్తు చేశారు. తరువాత జాతీయోద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మలిచిన మహాత్మా గాంధీ 1915లో భారత్‌కు తిరిగి వచ్చిన అనంతరం చంపారన్ సత్యాగ్రహం (1917), అహ్మదాబాద్ మిల్లు కార్మికుల పోరాటం (1918), రౌలట్ వ్యతిరేక సత్యాగ్రహం (1919), సహాయ నిరాకరణ ఉద్యమం (1920), ఉప్పు సత్యాగ్రహం--దండి యాత్ర (1930) వంటి ఉద్యమాలకు నాయకత్వం వహించారని తెలిపారు. లోకమాన్య బాల గంగాధర్ తిలక్, లాలా లజపతిరాయ్, బిపిన్ చంద్ర పాల్, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభభాయ్ పటేల్, సుభాష్ చంద్రబోస్ వంటి నాయకులు తమదైన మార్గాల్లో స్వాతంత్ర్య ఉద్యమానికి బలాన్ని చేకూర్చారని అన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి యువ విప్లవకారులు దేశం కోసం ప్రాణత్యాగం చేసి యువతలో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించారని పేర్కొన్నారు. 1942 ఆగస్టు 8న క్విట్ ఇండియా ఉద్యమానికి మహాత్మా గాంధీ "చేయండి లేదా చావండి" అనే పిలుపునిచ్చారు. ఈ ఉద్యమంలో రైతులు, కార్మికులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. 1942 నుంచి 1947 వరకు సాగిన చివరి ఐదేళ్ల ప్రజా ఉద్యమం బ్రిటిష్ పాలన ముగింపుకు కీలకంగా మారిందని అన్నారు. "మనకు లభించిన స్వాతంత్ర్యం వెనుక వేలాది మంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు ఉన్నాయి. వారి త్యాగాలను స్మరించుకోవడం మాత్రమే కాదు.. వారు కలలుగన్న స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత"అని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. "స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. యువత దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్య, విజ్ఞానం, క్రమశిక్షణతో ముందుకు సాగాలి. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తూ సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేయాలి"అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
ఈ కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**దేవరకొండ ఆగస్టు 15( మహాప్రభ )**
స్పోర్ట్స్ అసోసియేషన్ భవనము నందు ఉదయం 8 గంటలకు జెండా వందనం కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగినది. అధ్యక్షుడు ఎన్.వి. టి. సభ్యులతో కలిసి జెండా ఎగరవేసి జెండా వందనం సమర్పించి అమరవీరులకు జోహార్లు అర్పించినారు. యువత మహనీయుల ఆశయాలను నెరవేర్చాలని, హక్కులను అనుభవించడంతోపాటు బాధ్యతలను నెరవేర్చడమే నిజమైన స్వాతంత్రమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, రాపోలు నిరంజన్, బత్తుల అమర్, భాస్కర్ రెడ్డి, తాళ్ల సురేష్, వంగూరు వెంకటేశ్వర్లు, వల్లమళ్ల ఆంజనేయులు, సముద్రాల వెంకన్న, జగదీశ్వర్ ఆచారి, కరాటే మాస్టర్ గోపి, మాకం మహేష్, శ్రీనయ్య, నరేష్, బాలాజీ, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు, అశోక్ సార్, సురేష్, రాము, క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు. ఎస్.బి.ఐ, దేవరకొండ శాఖ నందు 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్యాగధనుల స్ఫూర్తితో.. జాతీయ జెండాకు ఘన వందనం

**-దేవరకద్ర కోర్టులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**-విద్యార్థులకు నోట్‌బుక్‌లు పంపిణీ చేసిన జూనియర్ సివిల్ జడ్జి శ్రావణ్ కుమార్**





**దేవరకద్ర, ఆగస్టు 15 ( మహాప్రభ )**
దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ దేవరకద్ర మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ జడ్జి--జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి శ్రావణ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తితో నేటి తరాలు దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. వేడుకల్లో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. దేశభక్తిని ప్రతిబింబించేలా దేశ వేషధారణలో పాల్గొన్న విద్యార్థులను జూనియర్ సివిల్ జడ్జి శ్రావణ్ కుమార్ అభినందించారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్‌లను పంపిణీ చేశారు. విద్యార్థులకు విద్యతో పాటు దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించడం అవసరమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకోవడం మాత్రమే కాకుండా.. వారు కలలుగన్న బలమైన, సమర్థవంతమైన భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలి అనే సందేశం వేడుకల్లో ప్రతిధ్వనించింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ హర్షద్, దేవరకద్ర ఎస్సై భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) దేవరకొండలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.





**దేవరకొండ ఆగస్టు 15( మహాప్రభ )**
ఎన్. సి.సి క్యాడెట్ల గౌరవ వందనం స్వీకరించిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ రవి ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం అన్ని విధాలుగా అభ్యున్నతి సాధిస్తుందని ఈ దేశంలో మనం ఈరోజు స్వేచ్ఛ వాయువులను పిలుస్తూ ఇంత ప్రశాంతమైనటువంటి జీవనాన్ని కొనసాగిస్తున్నామంటే దానికి ఎందరో మహానుభావులు దేశ స్వాతంత్రం కోసం పోరాడారన్నారు వారందరినీ స్మరించుకొని వారి త్యాగాన్ని గుర్తు చేశారు. దేశం అభివృద్ధి చెందాలంటే దేశంలోని ప్రతి ఒక్క పౌరులు కూడా వ్యక్తిగత అభివృద్ధి చెందాలని విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగి సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు పొంది దేశానికి మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. తదనంతరం వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జి.కోటయ్య అకాడమిక్ కోఆర్డినేటర్ సి. లింగమయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ జి. లింగారెడ్డి, డాక్టర్ కె.పృథు, డాక్టర్ ఎం.ప్రభాకర్, డాక్టర్ కె. రేణుక, డాక్టర్ వి. మకట్లాల్ తదితర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) దేవరకొండలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# స్వాతంత్ర్య స్ఫూర్తితో పెద్దవంగర పులకింత





**ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

పెద్దవంగర, ఆగస్టు 15: (మహాప్రభ)
80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దవంగర మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో శనివారం జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించుకున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు.

పోలీస్ స్టేషన్ ఖాకీ నీడలో జాతీయ జెండా..
దేశభక్తి చాటిన పోలీసు దళం
పోలీస్ స్టేషన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించనున్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ సేవలో తమ కర్తవ్యాన్ని కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

తహసీల్దార్ కార్యాలయం
తహసీల్దార్ కార్యాలయంలో త్రివర్ణ పతాక రెపరెపలు..
స్వాతంత్ర్య వేడుకలకు ఘన ఏర్పాట్లు
తహసీల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అధికారులు, సిబ్బంది జాతీయ జెండాను ఆవిష్కరించి దేశ సమైక్యత, సౌభ్రాతృత్వం, ప్రజాసేవ ప్రాధాన్యతను చాటుకున్నారు.

ఎంపీడీవో కార్యాలయం
అభివృద్ధి కార్యాలయంలో దేశభక్తి సందడి..
ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు
ఎంపీడీవో కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించుకున్నారు. మండల అభివృద్ధిలో అధికారులు, సిబ్బంది చేస్తున్న సేవలను గుర్తు చేసుకుంటూ జాతీయ జెండాకు గౌరవం సమర్పించనున్నారు. ప్రజల సంక్షేమం, గ్రామీణాభివృద్ధికి మరింత అంకితభావంతో పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం
చిన్నారుల చేతుల్లో త్రివర్ణ పతాకం.. కస్తూర్బాలో దేశభక్తి వెల్లువ
కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. విద్యార్థినులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ నిర్మాణంలో విద్యార్థుల పాత్రను వివరించుకున్నారు.

ఒక్క జెండా.. ఒక్క జాతి.. ఒక్కటే స్ఫూర్తి
పెద్దవంగర మండలంలో ప్రభుత్వ కార్యాలయాల నుంచి విద్యాసంస్థలు, రాజకీయ పార్టీ కార్యాలయాల వరకు ఎక్కడ చూసినా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి భావనను చాటుతూ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.

# ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మన దేశానికి స్వాతంత్ర్యం

**- దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



**దేవరకొండ ఆగస్టు 15( మహా ప్రభ )**
ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మన దేశానికి స్వాతంత్ర్యం లభించింది అని దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ..... పరాయి వలస పాలనను పారదోలి 1947 ఆగస్టు 15న భారతదేశం స్వయంపాలనను సాధించుకుందని తెలిపారు.నిస్వార్థ పోరాట స్ఫూర్తి, దార్శనిక నాయకత్వం, త్యాగంతో కూడిన ప్రజల భాగస్వామ్యమే దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించాయని పేర్కొన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని కోరారు.79 వసంతాలు పూర్తి చేసుకుని 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్న ఈ శుభ సందర్భంలో దేశంలో సామాజిక న్యాయం, ఆర్థిక ప్రగతిని ప్రతి ఒక్కరూ పునశ్చరణ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఫెడరల్ పాలనా విధానం, సెక్యులర్ స్ఫూర్తితో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం మరింత ముందుకు సాగేందుకు ఇంకా చేరుకోవాల్సిన లక్ష్యాలను గుర్తించాల్సిన అవసరం ఉందని తెలిపారు.భవిష్యత్తులో దేశ పాలనలో భాగస్వామ్యం కానున్న నేటితరం మరింత జ్ఞానం, సహనం, దార్శనికతతో ముందడుగు వేసినప్పుడే స్వాతంత్ర్యోద్యమ త్యాగాల ఫలాలు ప్రతి గడపకు చేరుతాయని అన్నారు.యువత దేశ భవిష్యత్తుకు మార్గదర్శకులుగా నిలిచి విద్య, ఉపాధి, సాంకేతిక రంగాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ ప్రజలందరూ సోదరభావంతో కలిసి ముందుకు సాగాలని, భారతదేశాన్ని మరింత అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రమావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, బీఆర్ఎస్ పార్టీ దేవరకొండ అధ్యక్షులు ,రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, గాజుల ఆంజనేయులు, నీల రవికుమార్, కౌన్సిలర్లు కేతావత్ రూప్లా నాయక్, ముత్యాల రవి,పొట్ట మధు, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, బొడ్డుపల్లి కృష్ణ, కేతావత్ శంకర్ నాయక్,. జనీబాబ్, జమీర్ బాబా, మాడం రాములు, వడత్య బాలు, వాజిద్ పాషా,సత్తార్,అఫ్రోజ్,నేనావత్ నాగార్జున, పగిడిమర్రి సతీష్, పాపయ్య గౌడ్, గుండాల వెంకట్, చాట్ల ప్రశాంత్,తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెదక్ శాసనసభ్యులు మైనం పల్లి రోహిత్ రావు జాతీయ జెండా ఆవిష్కరణ.



**మెదక్ జిల్లా -15ఆగస్ట్ (మహాప్రభ ).**
80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మెదక్ పట్టణంలో రాందాస్ చౌరస్తా, చారిత్రాత్మక ఖిల్లా, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మెదక్ శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.తర్వాత ఎస్పీ కార్యాలయం ఆవరణలో గల పర్యట గ్రామస్తులు జరిగిన అధికారిక కార్యక్రమం డాక్టర్ వివేక్ వెంకటస్వామి రాష్ట్ర కార్మిక ఉపాధి శాఖల మంత్రివర్యులతో కలిసి జాతీయ జెండా ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఎత్తైన మెదక్ ఖిల్లా పై ఎక్కి జెండా ఆవిష్కరణ చేయడం పట్ల పాల్గొన్న నాయకులు కార్యకర్తలు ప్రజలు ఇది దేశభక్తికి నిదర్శనమని కొనియాడారు. ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగం చేసిన సమరయోధులు, అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని, యువత దేశ భవిత కోసం ఆలోచించాలని అన్నారు. నేడు స్వేచ్ఛగా జీవిస్తున్నాం అంటే అమరుల త్యాగ ఫలితమే అని పేర్కొన్నారు, దేశ సమగ్రత, ఐక్యత, సార్వభౌమత్వాన్ని కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కానుక రాధిక భూపతి రాజు వైస్ చైర్మన్ జ్యోతి నరేష్ గౌడ్ , మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ,పట్టణ పార్టీ అధ్యక్షులు మందుగుల గంగాధర్, మాజీ మున్సిపల్ చైర్మన్లు టి చంద్రపాల్,గూడూరు కృష్ణ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్, మున్సిపల్ కౌన్సిలర్లు ఎండి మనస్సురాలి, శృతి సంతు,ఫాతిమా, అరుణ సిద్ధిరాములు,హరిత నర్సింగ్ రావు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొజ్జ. పవన్ , కో ఆప్షన్ సభ్యులు ఏం డి తహెరెల్లి, అనూష, నాయకులు మ్యాడం బాలకృష్ణ,మైనార్టీ సెల్ అధ్యక్షులు సూఫీ,బాలరాజు, ఆంజనేయులు గౌడ్ , గాడి రమేష్,దేవుల నాయక్,మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఉమర్ , ఎండి ఫాసిల్, ఎండి. అమీర్, బాల్రాజ్ యాదవ్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ



**దేవరకద్ర, ఆగస్టు 15 (మహాప్రభ):**
స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవరకద్ర మున్సిపాలిటీలోని పాత బస్టాండ్‌లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవరకద్ర మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు మున్నూరు బాలరాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధి, సమాజ శ్రేయస్సు కోసం ఐక్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. దేశ ఐక్యత, సమగ్రత, సౌభ్రాతృత్వాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. జట్టి నరసింహారెడ్డి శ్రీకాంత్ యాదవ్ ఉప్పరి సత్యం కర్ణం రాజు వడ్డే కొండల్ ఉప్పిల్లా వెంకట్ రాములు దొబ్బలి ఆంజనేయులు కాటన్ ప్రదీప్ కుమార్ గౌడ్ కార్యక్రమంలో పాల్గొన్నారు కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొని జాతీయ జెండాకు గౌరవం తెలిపారు. దేశభక్తి, ఐక్యత, సోదరభావాన్ని చాటుతూ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

# తూప్రాన్ లోని సుభాష్ చంద్రబోస్ వద్ద స్వతంత్ర వేడుకలు.



**తూప్రాన్, ఆగస్టు 15 (మహా ప్రభ):** స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శ్రీ సుభాష్ చంద్రబోస్ వద్ద సూర్యచంద్ర వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అధ్యక్షుడు పసుల నారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయగీతం ఆలపించి గౌరవ వందనం చేశారు. అనంతరం ఆనాటి స్వతంత్ర సమరయోధులను స్మరించుకొని కొనియాడారు. ఇందులో సీనియర్ నేత వెంకట్ నారాయణ, శ్రీరాములు, గుమ్మడి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ఎక్కల్ దేవ్ వెంకటేష్ యాదవ్, తలారి మల్లేష్, పసుల తిరుపతి, జక్కపురం శ్రీనివాస్, జి. జనార్దన్, తుమ్మల మల్లేష్, కిరణ్, బుడ్డ కృష్ణ తదితరులు ఉన్నారు.

# దండుపల్లి లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు.



**మనోహరాబాద్, ఆగస్టు 15 (మహాప్రభ)** స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మనోహరాబాద్ మండలం దండుపల్లి లో స్వతంత్ర దినోత్సవ వేడుకలను గ్రామ సర్పంచ్ మరాటి నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జనగణమన గీతాన్ని ఆలపించి గౌరవ వందనం చేశారు. ఇందులో గ్రామ సెక్రెటరీ, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# స్వతంత్ర దినోత్సవ సందర్భంగా దాతృత్వం చాటుకున్న అంగవైకల్యుడు.



**తూప్రాన్, ఆగస్టు 15 (మహాప్రభ)** ఇస్లాంపూర్ ప్రభుత్వ పాఠశాలలో తాను చదివి విద్యా బుద్ధులు నేర్చుకున్న పాఠశాలలోనే తాను విద్యావాలంటీర్ గా పనిచేసిన వ్యక్తి గడ్డమీద వెంకటేష్ అంగవైకల్యుడు. విద్యా వాలంటరీ వ్యవస్థ రద్దు కావడంతో విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ పాఠశాల విద్యను ప్రతిఒక్కరు వినియోగించుకోవాలనే తపనతో ఒక అంగవైకల్యం కలిగిన అదే వ్యక్తి పాఠశాలలో ప్రైవేట్ విద్యా వాలంటరీని నియమించడం జరిగింది. తనకు ప్రభుత్వం ఇచ్చే నెలకు 4000 పెన్షన్ ను ఒక సంవత్సర కాలానికి వచ్చే మొత్తం తన పెన్షన్ ను చెక్ రూపకంగా స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పాఠశాల విద్యా వాలంటరీకి జీతభత్యాల పేరిట అందించారు. ఇందులో ఇస్లాంపూర్ గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి, పాఠశాల ప్రధాన పాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

# ఎల్లారెడ్డి తహసీల్దార్ ప్రేమ్‌కుమార్‌కు ఉత్తమ సేవా పురస్కారం

**ప్రజా సేవలో అంకితభావానికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం**



**ఎల్లారెడ్డి, ఆగస్టు 15, (మహాప్రభ)** రెవెన్యూ శాఖలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న ఎల్లారెడ్డి తహసీల్దార్ బి. ప్రేమ్‌కుమార్‌కు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో చొరవ చూపడంతో పాటు రెవెన్యూ శాఖ సేవలను ప్రజలకు అందుబాటులో ఉండేలా సమర్థవంతంగా నిర్వహించినందుకు ఈ గుర్తింపు లభించింది. విధి నిర్వహణలో అంకితభావం, ప్రజా సేవలో బాధ్యతాయుతమైన పనితీరుకు ఈ పురస్కారం నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ.. పురస్కారం అందుకోవడం సంతోషంగా ఉందని, ఇది తనపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజలకు పారదర్శకంగా, మెరుగైన రెవెన్యూ సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రేమ్‌కుమార్‌కు ఉత్తమ సేవా పురస్కారం లభించడంపై తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, అధికారులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

# త్యాగధనుల స్ఫూర్తితో దేశాభివృద్ధికి కృషి చేయాలి

**పెద్దవంగరలో ఘనంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు**



**పెద్దవంగర ఆగస్టు 15 (మహాప్రభ)** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు పెద్దవంగర మండల బీఆర్ఎస్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు ఈదురు అయిలయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలు, నాయకులు, అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వేచ్ఛ లభించిందన్నారు. వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ దేవస్థాన చైర్మన్ వి.రామచంద్రయ్య శర్మ, శ్రీరాం సంజయ్, మండల నాయకులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాయపల్లి లో జెండా పండుగ.





**తూప్రాన్, ఆగస్ట్ 15 (మహాప్రభ)** స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా తూప్రాన్ మండలం వెంకటాయపల్లి గ్రామపంచాయతీ వద్ద జాతీయ పతాకన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేసిన గ్రామ సర్పంచ్ హరీష్ గౌడ్ పాలకవర్గం సభ్యులు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల అవసర నిమిత్తం నూతనంగా టాయిలెట్స్ రూములను నిర్మించడం జరిగింది. ఈ నేపథ్యంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సర్పంచ్ హరీష్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం పంచాయతీ ఆవరణలో చెత్త డబ్బాలను పంపిణీ చేశారు. ఇందులో గ్రామ సెక్రెటరీ కళ్యాణి, ఉప సర్పంచ్, పాలకవర్గం సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా వెంకటరత్నపూర్ లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు.

**-విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్, నోటుబుక్కుల పంపిణీ**



**తూప్రాన్, ఆగస్టు 15.(మహాప్రభ)** తూప్రాన్ మండలం వెంకటారత్నపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ సర్పంచ్ కిచ్చిగారి భాగ్యలక్ష్మి జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించి గౌరవ వందనం చేశారు. అనంతరం ఉప సర్పంచ్ మహేష్ యాదవ్ విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు బుక్కులు పంపిణీ చేశారు. ఇందులో గ్రామ సెక్రెటరీ అన్నపూర్ణ, పాలకవర్గం సభ్యులు, యువకులు, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

**జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ యేకుల రాజారావు**



**దేవరకొండ ఆగస్టు 15( మహాప్రభ)** దేవరకొండ నియోజకవర్గం నేరడు గోమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామానికి చెందిన చేపూరి రమాదేవి – మురళి దంపతుల కుమార్తె గౌతమి ఆమ్రపాలి మొదటి జన్మదిన వేడుకలు దేవరకొండ పట్టణం శివాజీ నగర్ స్వగృహంలో జరిగిన కార్యక్రమానికి హాజరై గౌతమి ఆమ్రపాలని ఆశీర్వదించిన టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ యేకుల రాజారావు . ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి, , మాల మహానాడు దేవరకొండ మండల అధ్యక్షులు బత్తుల దినాకర్ మాల మహానాడు ప్రధాన కార్యదర్శి మెడ సైదులు, సుదర్శన్, , కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు ,

# జాతీయ జెండాను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి





**దేవరకద్ర, ఆగస్టు 15, మహాప్రభ:** దేశభక్తి భావం ఉప్పొంగేలా దేవరకద్ర మున్సిపాలిటీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు గౌరవ వందనం చేశారు. అంతకుముందు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించగా, అక్కడికి హాజరైన ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువత, మున్సిపల్ సిబ్బంది జాతీయ గీతంతో దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం అనేది కేవలం వేడుక కాదు.. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా మనకు లభించిన అమూల్యమైన స్వేచ్ఛ అని, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. జాతీయ జెండా రెపరెపలాడుతున్న వేళ చిన్నారులు, యువకులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడంతో మున్సిపాలిటీ కార్యాలయ ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. ఈ వేడుకలు దేశం పట్ల మనకున్న ప్రేమను, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను మరోసారి గుర్తుచేసేలా హృదయాలను హత్తుకున్నాయి. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ శానిటరి ఇన్స్పెక్టర్ అవార్డు గ్రహీత బిబి శంకర్ గౌడ్



**దేవరకొండ ఆగస్టు 15( మహాప్రభ )** 80వ" భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్గొండ కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్రమంలో దేవరకొండ మున్సిపాలిటి శానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్ గౌడ్ అవార్డును అందుకున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి, ఎంపీ. రఘువీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ చేతుల మీదుగా ఆయన ఉత్తమ అవార్డును స్వీకరించారు.2026బి27 సంవత్సరానికి దేవరకొండ మున్సిపాలిటి శానిటరి ఇన్స్పెక్టర్ గా అందించిన సేవలను గుర్తించిన ప్రభుత్వం ఆయనకు ఈ అవార్డును అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. తమకు ఉత్తమ శానిటిరి ఇన్స్పెక్టర్ అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు, తన సేవలను గుర్తించి ప్రోత్సహించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మరియు కమిషనర్ రామ దుర్గా రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వున్న శైలజ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు కార్యాలయ అధికారులు,సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు

# డబుల్ బెడ్ రూమ్, కెసిఆర్ నగర్లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు.

**తూప్రాన్, ఆగస్టు 15 (మహాప్రభ)** స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలను కెసిఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసుల ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జనగణమన గీతాన్ని ఆలపించి గౌరవ వందనం చేశారు. ఇందులో భాగంగా మజీద్ పల్లిసత్తి, పీర్లపల్లి వెంకటేశం గౌడ్, ప్రవీణ్, బొల్లు శ్రీకాంత్, యాద గౌడ్, రమేష్, మున్నా, దాసరి దేవేందర్, వినయ్, చెంది స్వామి,ఇమామ్, పోచయ్య, సలీం, ప్రభు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు



# ఫ్లెక్సీ వివాదం.. కాంగ్రెస్‌లో ముదిరిన విభేదాలు

**-దాడి ఆరోపణలపై కౌంటర్.. గత కేసుల ప్రస్తావనతో వేడెక్కిన రాజకీయం**

**-బాలికకు సంబంధించిన లైంగిక నేరం కేసు అంశాన్ని ప్రస్తావించిన కాంగ్రెస్ నాయకులు**



**పెద్దవంగర, ఆగస్టు 15 ( మహాప్రభ ):**
మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామంలో బోనాల సందర్భంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ఫ్లెక్సీల విషయంలో తలెత్తిన వివాదం మరో మలుపు తిరిగింది. తనపై దాడి చేశారంటూ కుమ్మరి రామ్మూర్తి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. దీనికి కౌంటర్‌గా కాంగ్రెస్ నాయకులు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు.
ఫ్లెక్సీ ఏర్పాటు సమయంలో రామ్మూర్తి వీడియోలు తీస్తుండగా వివాదం తలెత్తిందని, వీడియోలు తీయవద్దని చెప్పినా కొనసాగించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారిందని నాయకులు ఆరోపించారు. ఆయన ఫోన్‌ను గ్రామస్థులు తీసుకున్నారని, అయితే దాడి చేయలేదని స్పష్టం చేశారు.

**గత కేసుల ప్రస్తావనతో కలకలం**

ప్రెస్‌మీట్‌లో రామ్మూర్తికి సంబంధించిన గత కేసులను నాయకులు ప్రస్తావించారు. ముఖ్యంగా బాలికకు సంబంధించిన లైంగిక నేరం కేసులో గతంలో జైలుకు వెళ్లినట్లు గ్రామంలో ఎవరిని అడిగిన చెప్తారని పేర్కొన్నారు. ఇలాంటి నేర చరిత్ర కలిగినటువంటి నాయకులను పార్టీలో ఉంచిన పత్రికలలో ఉంచిన మానవ హక్కుల సంఘం లో ఉంచిన సమాజానికి ఎంతో నష్టం జరుగుతుందని హెచ్చరించారు. పోలీసులు ఇలాంటివారు మాపై నిరారోపణ చేసే ముందు వారి నేర చరిత్ర తెలుసుకొని మాపై అబాండాలు వేయొచ్చని పేర్కొన్నారు.
రిపోర్టర్, హ్యూమన్ రైట్స్ సభ్యుడినంటూ ప్రజలపై ప్రభావం చూపేందుకు ప్రయత్నిస్తున్నారని నాయకులు ఆరోపించారు. ఇసుక ట్రాక్టర్లను ఆపుతో వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ గ్రామంలో చలామణి అవుతున్నాడని తెలిపారు. గత సర్పంచ్ ఎన్నికల్లోనూ పార్టీకి వ్యతిరేకంగా పనిచేశారని ఆ వర్గం వారు ఎప్పటికైనా సొంత పార్టీకి కాకుండా మరి ఇతర పార్టీ వాళ్ళు పిలిచిన వెళ్లే స్వభావం కలిగిన వాళ్ళని పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేసే వాళ్ళము మేమే అని విమర్శించారు.
కాంగ్రెస్‌లోని రెండు వర్గాల మధ్య ఇప్పటికే ఉన్న విభేదాలను ఫ్లెక్సీ వివాదం మరింత పెంచుతోందని నాయకులు పేర్కొన్నారు. పార్టీ అధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఇరువర్గాలను సమన్వయం చేసేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో ఇలాంటి వివాదాలు పార్టీ ప్రతిష్ఠకు నష్టం కలిగిస్తాయని అన్నారు.
దాడి ఆరోపణలపై పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను తేల్చాలని నాయకులు కోరారు. ఇరువర్గాల మధ్య విభేదాలకు పార్టీ అధిష్ఠానం జోక్యం చేసుకుని పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.


## పాపన్నపేట చేనేత సహకార సంఘం వద్ద ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.చైర్మన్ కొడపాక విట్టల్.



**మెదక్ జిల్లా-15 ఆగస్ట్ (మహాప్రభ ).** మండల కేంద్రమైన పాపన్నపేట చేనేత సహకార సంఘం వద్ద శనివారం రోజు 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత సహకార సంఘం చైర్మన్ కొడపాక విట్టల్ కొబ్బరికాయ కొట్టి జండా విష్కర చేశారు. ఈకార్యక్రమంలో చేనేత సహకార సంఘం చైర్మన్ కొడపాక విఠల్, ఉపాధ్యక్షులు పల్లె సంగమేశ్వర్, ప్రధాన కార్యదర్శి,డైరక్టర్లు దాసరి యాదగిరి,పల్లె లక్ష్మణ్, జూకంటి సంగయ్య,పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు వళ్ళందేశీ శ్రీనివాస్,పద్మశాలి నాయకులు పోల శ్రీనివాస్,పల్లె రాములు,శివకుమార్, చామంతుల మల్లయ్యా,తూర్పు రాములు,తూర్పు రమేష్, యూగేందర్, బీకొండ రాములు, సంపత్,పల్లె సాయి,రాజేష్, పల్లె రాజు,కొడపాక బాలయ్య,
తదితరులు పాల్గొన్నారు.

## నాగ పంచమి వేడుకలకు ముస్తాబైన శ్రీ పేరూరు సరస్వతీ మాత ఆలయం.

**ఈనెల 17న ఆలయంలో గరుడ నాగ పంచమి మహోత్సవాలు.ఆలయ అర్చకులు మహేష్ హైటెక్ పంతులు.**



**మెదక్ జిల్లా -15ఆగస్టు(మహాప్రభ )**
మెదక్ మండల పరిధిలోని పేరూరు గ్రామ శివారు లోని మంజీరా నది ఒడ్డున స్వయంభువుగా వెలసిన శ్రీ సరస్వతీ మాత ఆలయం. మంజీరా నది ఒడ్డున జనమే జయుడు సర్పయాగం చేసిన స్థలంలో ఇప్పటికీ తవ్వినకొద్దీ విభూతి వస్తుంది.. ఇలాంటి ప్రత్యేకత సంతరించుకున్న ఆలయంలో ఈనెల 17న (సోమవారం) గరుడ నాగ పంచమి మహోత్సవ కార్యక్రమానికి భక్తులకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు కల్పించినట్లు ఆలయ వ్యవస్థాపకులు దొర్బల రాజ మౌళిశర్మ,ప్రధాన అర్చకులు హైటెక్ మహేష్ పంతులు శర్మలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గరుడ నాగ పంచమి వేడుకలలో ఉదయాన్నే స్వామీ వారికి సర్పదోష నివారణ పూజలు,కాల సర్పదోష నివారణ పూజలు,నాగ దోష నివారణ పూజలు,వివాహ ప్రాప్తి పూజలు,సంతాన ప్రాప్తి పూజలు,ఆరోగ్య శాంతి పూజలు,ఆర్థికాభివృది పూజలు,అశీగ్రహ,భావగ్రహ శాంతి పూజలు,కుజ, రాహు,కేతుగ్రహ శాంతి పూజలు,పంచామృత అభిషేకములు, అమ్మవారికి నైవేద్యం,మంగళ హారతి, మంత్ర పుష్పం,అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయం అందజేసి స్వామీ వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# దేవరకద్రలో సామాజిక ఐక్యతకు ప్రతీకగా కౌన్సిలర్ల సన్మానం



**దేవరకద్ర, ఆగస్టు 15 ( మహాప్రభ ):**
దేవరకద్ర మున్సిపల్ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల నుంచి కౌన్సిలర్లుగా ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను పార్టీలకు అతీతంగా ఘనంగా సన్మానించారు. సామాజిక ఐక్యత, పరస్పర గౌరవం, ప్రజాస్వామ్య విలువలకు ప్రతీకగా నిర్వహించిన ఈ కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. తెలంగాణ రాష్ట్ర కురుమ, యాదవ సంఘాలతో పాటు హరిజన, గిరిజన సంఘాల నాయకులు, వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు కలిసి ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల్లో పార్టీలు వేర్వేరైనా.. ప్రజా సేవలో అందరూ ఒక్కటే అనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. ప్రజల నమ్మకంతో ఎన్నికైన కౌన్సిలర్లు మున్సిపాలిటీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఎమ్మార్వో హర్షద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు తమ తమ వార్డుల సమస్యలను పరిష్కరించడంతో పాటు దేవరకద్ర మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని నాయకులు సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాదిగ దండోరా వర్కింగ్ ప్రెసిడెంట్ దొబ్బలి అంజి, ఉప్పిళ్ల వెంకట్రములు, చెన్నప్ప, రామంజి, జగన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షుడు కే.వీ. రాజు, జి. రాంపండు, కే. హనుమంతు, అంజి, వీరేశ్ తదితర కురుమ సంఘం నాయకులు, వివిధ సామాజిక సంఘాల ప్రతినిధులు పాల్గొని కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలకు అతీతంగా సామాజిక వర్గాల నాయకులంతా ఒకే వేదికపైకి వచ్చి ప్రజాప్రతినిధులను సన్మానించడం దేవరకద్రలో సామాజిక సమైక్యతకు నిదర్శనంగా నిలిచింది. ప్రజా ప్రతినిధులు కూడా అందరి సహకారంతో

## పెద్ద కొడప్గల్ అధికారుల విధి నిర్వహణలో అంకితభావానికి గుర్తింపు




**కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్గల్, ఆగస్టు 15 (మహాప్రభ):**
80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పెద్ద కొడప్గల్‌కు చెందిన అధికారులకు ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో శనివారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విధి నిర్వహణలో అంకితభావం, బాధ్యతాయుత సేవలు, విధి పట్ల నిబద్ధత కనబరిచిన అధికారులను అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు.
డాక్టర్ ఉమాకాంత్, తహశీల్దార్ రాజశేఖర్,ఎంపిఓ లక్ష్మీకాంత్ రెడ్డి,జీపిఓ లకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉమాకాంత్ మాట్లాడుతూ డీఎండహెచ్ఓ వెంకట్ తన సేవలను గుర్తించి ఉత్తమ వైద్యుడిగా ప్రశంసా పత్రాన్ని అందించినందుకు సంతోషంగా ఉందని ఇదే విధంగా ఎల్లవేళల ఉత్తమ సేవలను ప్రజలకు అందిస్తానని తెలిపారు.ఆసుపత్రి సిబ్బంది,బంధువులు, స్నేహితులు వారిని అభినందించారు.

# స్వాతంత్ర్య స్ఫూర్తితో.. పోతున కళాశాలలో వేడుకలు

**జాతీయ జెండా ఆవిష్కరణ.. దేశభక్తి సందేశంతో విద్యార్థుల్లో ఉత్సాహం**



**పాలకుర్తి, ఆగస్టు 15 మహాప్రభ):**
పాలకుర్తిలోని శ్రీ పోతున జూనియర్ కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్ మోహిద్దిన్ ఆదేశాల మేరకు ఇంగ్లీష్ అధ్యాపకుడు గిద్దె లక్ష్మణ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతంతో వేడుకలకు శ్రీకారం చుట్టారు.
ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు వారు చేసిన పోరాటాన్ని విద్యార్థులకు వివరించారు. స్వాతంత్ర్య దినోత్సవం ప్రాధాన్యతను తెలియజేస్తూ.. దేశభక్తి, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన పౌరసత్వంతో విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం విద్యార్థుల్లో దేశభక్తి భావాలు ఉట్టిపడేలా కార్యక్రమం కొనసాగింది. స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా కళాశాల ఆవరణలో సందడి నెలకొంది. కార్యక్రమంలో తెలుగు అధ్యాపకురాలు శిరీష, ఫిజిక్స్ అధ్యాపకుడు జి. మహేందర్, అధ్యాపకులు రచన, స్వాతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కన్కల్ జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా బోనాల ఉత్సవం

**అంజయ్య సార్ ఆధ్వర్యంలో**





**తాడ్వాయి ఆగస్టు15(మహాప్రభ)**
స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కన్కల్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో శనివారం బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉత్సాహంగా పాల్గొని సంప్రదాయబద్ధంగా బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో హాజరై బోనాలను అలంకరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మహిళలు, విద్యార్థినులు భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించి అమ్మవారిని కొలిచారు. సంప్రదాయ కళలు, సంస్కృతిని ప్రతిబింబించేలా కార్యక్రమం సాగడంతో పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో బోనాల ఉత్సవాన్ని నిర్వహించినట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులంతా ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# సంగెపు నర్సింలు కు ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందజేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి.




**మెదక్ జిల్లా -15ఆగస్ట్ (మహాప్రభ ).**
80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మెదక్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ప్రాంగణంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. వారి పోరాటాలు, త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం పోలీస్ గ్రౌండ్లో జిల్లా ముఖ్య అతిథులు ప్రేక్షకులు సాంస్కృతిక కార్యక్రమాలను తిలగించారు అనంతరం. జిల్లాలో ఉత్తమప్రతిభ కనబరిచిన జిల్లా అధికారులకు, సహ ఉద్యోగులకు మంత్రి వివేక్ వెంకటస్వామి, మరియు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రాల అందించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా రోడ్డు భవనంల శాఖ లో గ్యాంగ్ మాన్ గా గత 45 సంవత్సరాల నుండి విధి నిర్వహణ నిర్వహిస్తున్న సంగెపు నర్సింలు కు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు ను ఈరోజు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను గత 42 సంవత్సరాల నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు మా ఉన్నత ఉద్యోగుల సహకారంతో నా తోటి ఉద్యోగుల సహకారంతో నాకు ఈ ఉత్తమ అవార్డు లభించిందని ఆయన తెలిపారు. ఈ అవార్డు గెలుపొందినందుకు నా తోటి ఉన్నత ఉద్యోగులకు నాతో పని చేసిన సహకార ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన కోరారు. ఇలాంటి సహకారం మా శాఖ నుండి ఎల్లప్పుడూ నాకు మరియు అతని సహోద్యోగులకు సహకారం ఉండాలని ఆయన కోరారు. ఈ అవార్డు రావడంతో ఎంతో సంతోషంగా ఉందని నాకు ఈ అవార్డు రావడానికి సహకరించిన నాతోటి మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి శంకర్, డిప్యూటీ ఇంజనీర్ కె వెంకటేశం,పి ఏ ఈ ఈ ఇ. కరుణ, ఏ ఈ ఈ ఏచ్ అరుణ్ రెడ్డి,ఏ ఈ ఈ విజయ సారధి,ఏ ఈ ఈ రవికుమార్,ఏ ఈ ఈ అవినాష్,డి ఏ ఓ శ్రవణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశ సమగ్రత, ఐక్యతను కాపాడాలి

**-అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి**

**-క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్**

**మెదక్ జిల్లా -15ఆగస్ట్ (మహాప్రభ ).**
స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. పోలీసు అధికారులు, సిబ్బంది సమక్షంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని పేర్కొన్నారు. దేశ సమగ్రత, ఐక్యత, సార్వభౌమత్వాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని ఎస్పీ తెలిపారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారి



సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. మహిళలు, బాలికలు, వృద్ధులు, బలహీన వర్గాల రక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని, నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. యువత మాదకద్రవ్యాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. పోలీసు సిబ్బంది అంకితభావంతో ప్రజలకు సేవలందిస్తూ ప్రజల భద్రతకు ముందువరుసలో నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు కృష్ణమూర్తి, సందీప్‌రెడ్డి, ఆర్ఐలు శైలేందర్, రామకృష్ణ, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.

**-మెప్మా అధ్వర్యంలో 3.5 కోట్ల రూపాయల జంబో చెక్కును లబ్ధి దారులకు అందజేత.**

**-స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలకు సన్మాన కార్యక్రమం.**

**-80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో.**

**-తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర మంత్రిత్వ శాఖల మంత్రివర్యులు. మరియు జిల్లా ఇన్చార్జ్ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి.**





**మెదక్ జిల్లా,-15ఆగస్ట్ (మహాప్రభ ).**
80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ప్రాంగణంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

ముందుగా ప్రాంగణానికి చేరుకున్న గడ్డం వివేక్ వెంకటస్వామి కి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, ఎస్పి డివి శ్రీనివాసరావు, పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక శాలువా కప్పి ప్రజా ప్రతినిధుల సమక్షంలో మంత్రి కి సన్మానించారు.

అనంతరం మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. వారి పోరాటాలు, త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని పేర్కొన్నారు.

ప్రజాప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు ప్రాధాన్యతనిస్తూ, సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ తెలంగాణను విశ్వవేదికపై సగర్వంగా నిలబెట్టేందుకు కృషి చేస్తోందని తెలిపారు.

భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం
భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు భూ భారతి చట్టాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విచ్చేసిన స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజా ప్రతినిధులకు, పురప్రముఖులకు, జిల్లా ప్రజలకు, అధికారులకు, విద్యార్థినీ, విద్యార్థులకు, పాత్రికేయులకు నా హృదయ పూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. జాతిపిత మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సర్దార్ వల్లభభాయ్ పటేల్ నాయకత్వంలో ఎందరో మహనీయుల త్యాగాలతో దేశానికి స్వాతంత్ర్యం సాధించుకున్నాం. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి ఆధ్వర్యములో రూపొందించబడిన రాజ్యాంగం మన దేశాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచేలా చేసింది. మన ఆకాంక్షలను అర్థం చేసుకొని, మన సమస్యలను పరిష్కరించే ప్రజాస్వామ్య భారతదేశాన్ని రూపొందించుకున్నాం. భారత జాతి స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేందుకు పోరాడిన త్యాగ ధనులందరికి ఈ సందర్భంగా జోహార్లు అర్పిస్తున్నాను. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేసిన తెలంగాణ వీరులకు జేజేలు పలుకుతూ, ఈ పోరాటంలో తమ ప్రాణాలు త్యాగం చేసిన తెలంగాణ అమరవీరులకు ఘనమైన నివాళులు అర్పిస్తున్నాను. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనే గాక, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి, ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించడం జరిగింది.

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మహాలక్ష్మి: పథకం ద్వారా
మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 4 కోట్ల 49 లక్షల సార్లు మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. దీని ద్వారా మహిళలకు 161 కోట్ల 49 లక్షల రూపాయల లబ్ధి చేకూరిందని వివరించారు.

విద్యుత్ శాఖ గృహజ్యోతి: మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 29 వేల 756 విద్యుత్ వినియోగదారులకు 200 యునిట్ల లోపు జీరో బిల్లు జారి చేయడం జరిగింది. ఈ పథకం ద్వారా ప్రభుత్వం మన జిల్లాలో ఇప్పటివరకు 108 కోట్ల 80 లక్షల సబ్సిడి అందజేసింది అన్నారు. జనవరి -2024 టూ జూలై 2026.6663 బావులకు రూ. 49 కోట్ల 97 లక్షలతో విద్యుత్ కనెక్షన్లు విడుదల చేయడం జరిగింది అని వెల్లడించారు. వ్యవసాయ శాఖ- రైతు భరోసా:పట్టా పాస్ బుక్ కలిగి ఉన్న ప్రతి రైతుకు రైతు భరోసా పెట్టుబడి మద్దతు పథకం కింద ఎకరానికి రూ.6000/- ఇవ్వబడుతుంది. మెదక్ జిల్లాలో వానాకాలం 2026 సంవత్సరముకు గాను మొత్తం 2,66,674 మంది రైతుల ఖాతాల్లో 222 కోట్ల 69 లక్షల రూపాయలు ఇప్పటి వరకు చేయడం జరిగిందన్నారు. వానాకాలం 2026 ఎల్నినో ప్రభావం వల్ల వర్షపాతం తక్కువ నమోదు అయ్యే అవకాశం ఉన్నందున తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా వరికి బదులుగా ఆరు తడి పంటలు వేయాలని సూచించింది. ఇందులో భాగంగా మెదక్ జిల్లాలో వరికి బదులుగా 28,933 ఎకరాల ఆరు తడి పంటలు కంది, మినుము, పెసర, సోయాబీన్, మక్కజొన్న, ఆముదం, కూరగాయలు, ఆయిల్ ఫామ్ మొదలైన పంటలు వేయడం జరిగింది. అని వెల్లడించారు. వైద్య మరియు ఆరోగ్య శాఖ రాజీవ్ ఆరోగ్యశ్రీ:

రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచి అమలు చేస్తున్నాము. ఈ పథకం ద్వారా మెదక్ జిల్లాలో 39 వేల 339 మంది పేదలు చికిత్సలు పొందగలిగారు, అందుకు గాను ప్రభుత్వం 110 కోట్ల 84 లక్షల రూపాయలు ఖర్చు చేసిందన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ మెదక్ జిల్లాలోని 1,076 అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఆరోగ్య లక్ష్మి పథకం కింద 5,633 మంది గర్భిణీలు, 3,771 మంది బాలింతలకు, అలాగే 6 నెలల నుండి 3 సంవత్సరాల లోపు 24,954 మంది పిల్లలకు టేక్ హోమ్ రేషన్ అందిస్తున్నారు. 3-6 సంవత్సరాల వయస్సు గల 22,979 మంది పిల్లలకు రోజువారీగా గుడ్డు, సంపూర్ణ భోజనం, స్నాక్స్ అందిస్తున్నామని చెప్పారు.

జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలకు 100% విద్యుత్, తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు టేబుల్స్. బుక్ ర్యాక్స్, ప్రీ-స్కూల్ పుస్తకాలు, యూనిఫారాలు అందించారు. 3-6 సంవత్సరాల పిల్లలకు ఆటపాటలతో కూడిన ప్రీ-స్కూల్ విద్య అందిస్తూ అంగన్వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక కేంద్రాలుగా అభివృద్ధి చేశామన్నారు. పౌర సరఫరా శాఖ:500 రూపాయలకే వంట గ్యాస్:

మెదక్ జిల్లాలో గృహ జ్యోతి పథకం లో భాగంగా ఇప్పటి వరకు 1 లక్ష 27 వేల మంది లబ్ధిదారులకు 8 లక్షల 64 వేల 388 గ్యాస్ సిలిండర్లు సప్లై చేయడం జరిగింది మరియు దీనికి గాను ఇప్పటి వరకు 26 కోట్ల 14 లక్షల రూపాయలు సబ్సిడి క్రింద ప్రభుత్వం ఖర్చుచేసినది. అని వివరించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా జిల్లాలో 2 లక్షల 42 వేల 353 కుటుంబాలకు చౌక ధర దుకాణాల ద్వారా ఇప్పటి వరకు మూడు నెలలకు సరిపడే 15 వేల 33 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఉచితంగా ఒకే సారి పంపిణి చేయడం జరిగింది. జిల్లాలో జనవరి 2025 నుండి ఇప్పటి వరకు 28 వేల 582 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగింది మరియు కార్డులలో పిల్లలను చేర్చుట తదితర మ్యుటేషన్లు వంటి 1 లక్ష 06 వేల 448 మంది కొత్త సభ్యులను రేషన్ కార్డులలో చేర్చడం జరిగినది. ఇందుకు గాను 6 వందల 38 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం రేషన్ కార్డు దారులు లబ్ధి పొందుతున్నారని తెలిపారు యాసంగి 2025-26 సీజన్లో జిల్లాలోని రైతులందరికీ నిర్దేశించిన మద్దతు ధర కల్పించుటకై, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 4 లక్షల 25 వేల 305 మెట్రిక్ టన్నుల వరి ధాన్యంను 1 లక్ష 344 మంది రైతుల నుండి కొనుగోలు చేసి ఇప్పటి వరకు 1 వేయి 16 కోట్ల 6 లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందని వెల్లడించారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ: తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే మొట్టమొదటిసారిగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతోంది. 2026 ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ ప్రయోజనాలు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా పనిచేయడంతో పాటు ప్రజా పంపిణీ వ్యవస్థలో అనేక ప్రయోజనాలు కలుగుతాయి. మెదక్ జిల్లాలో 2,41,393 మంది రేషన్ కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందించనున్నారు.

విద్యా శాఖ: మెదక్ జిల్లాలో 2026-27 విద్యా సంవత్సరంలో 905 ప్రభుత్వ పాఠశాలలలో 72,896 విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు అన్నారు.

ప్రజా ప్రభుత్వం విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ (టి పి యస్ ) ను ఏర్పాటు చేస్తోంది ఇందులో భాగంగా మెదక్ జిల్లాకు రెండు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ మంజూరు కావడం జరిగింది. వీటిని సుమారు 20 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నారని ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు ప్రభుత్వం మెదక్ జిల్లా రామాయంపేటలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ (వై ఐ ఐ ఆర్ యస్ )స్థాపనకు మహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ పాఠశాలను 20 ఎకరాల విస్తీర్ణంలో సుమారు 200 కోట్ల వ్యయంతో నిర్మిస్తూ, 2,500 మంది విద్యార్థులకు వసతి కల్పించే సామర్థ్యంతో అభివృద్ధి చేస్తున్నామన్నారు.

ప్రస్తుతం జిల్లాలో 120 ప్రాథమిక పాఠశాలలో 1417 విద్యార్థులకు ప్రీ ప్రైమరీ (పూర్వ ప్రాథమిక విద్య) తరగతులు నిర్వహించబడుతున్నాయని 16 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చిన్న మరమ్మతు పనుల నిమిత్తం మొత్తం రూ. 326.00 లక్షలు మంజూరు చేయ బడి నా యని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు :సొంత ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి రూ.5 లక్షల సబ్సిడీతో, గౌరవప్రదంగా నివసించేలా పక్కా గృహాన్ని కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. ఇందులో భాగంగా మన మెదక్ జిల్లాలో మొదటి విడత కింద రూ.447.75 కోట్ల బడ్జెట్తో మొత్తం 8,955 ఇండ్లను మంజూరు చేయడం జరిగింది. రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల పథకం, కూడా ప్రారంభం చేసుకున్నాం, రెండవ విడతలో గుడిసెలో నివాసం ఉంటున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరిగినది, గుడిసెలు లేని గ్రామలే ప్రభుత్వ లక్ష్యం. అని చెప్పారు. మంజూరైన ఇండ్లలో ఇప్పటికే 7,382 ఇండ్ల నిర్మాణ పనులు క్షేత్రస్థాయిలో ప్రారంభమై, అందులో 4,353 ఇండ్లు పూర్తి స్థాయి నిర్మాణానికి చేరుకోగా, మిగిలిన

ఇండ్లన్నీ వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. ఇండ్ల నిర్మాణ ప్రగతిని బట్టి ఇప్పటివరకు 6,309 మంది లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో రూ. 169 కోట్ల 18 లక్షల రూపాయలు నేరుగా జమ చేయడం జరిగిందన్నారు

రెవిన్యూ శాఖ రీ సర్వే :తెలంగాణా ప్రబుత్వం రాష్ట్రంలో భూముల యొక్క రిసర్వే విదానం (డిజిటల్ సర్వే ) చేయుటకు అధికారికంగా ప్రకటన చేయగా అందులో బాగముగా మెదక్ జిల్లా యందు భూమి కొలతలు మరియు రికార్డుల కార్యలయం నందురి సర్వే యందు బాగముగా తెలంగాణా సర్వే మరియు సరిహద్దుల చట్టం విభాగము. మొదటి విడతగా 24 చేయడం జరిగినది. అందులో బాగముగా (10) గ్రామములు యొక్క రి సర్వే పూర్తి చేయడం జరిగినది దీనికి సంబంధించి 9 (2) నోటీసులు జారి చేయడం జరుగుతున్నది నైనది దీనికి సంబందించి అబ్యంతరాలు స్వకరణ తర్వాత, వాటిని నివృతి చేసి కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వటానికి సంసిద్ధత అవుచున్నాము అని తెలుపటానికి గర్వ పడుచున్నాము. తెలంగాణా రాష్ట్రంలో మెదక్ జిల్లా మొదటి స్థానంలో ఉన్నందుకు గర్వ పడుచున్నాము. అని వెల్లడించారు. అటవీ శాఖ:జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమం ద్వారా ఈ సంవత్సరం 31 లక్షల 95 వేల మొక్కలు నాటుట లక్ష్యం కాగా ఇప్పటి వరకు 14 లక్షల 30 వేల మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు.

జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ 2026-27 ఆర్థిక సం.లో బ్యాంక్ లింకేజ్ 12000 సంఘాలకు 610.72 కోట్ల్లు లక్ష్యానికి గాను ఇప్పట్టి వరకు 1819 సంఘాలకు 145.62 కోట్లు రూపాయల ఋణాలు అందించి మహిళా సంఘాల సభ్యులకు చిన్న తరహ వ్యాపారాలు పెట్టించి వారి ఆర్థిక ప్రగతికి తోడ్పడడం ఎంతో అభినందనీయమన్నారు.

జిల్లాలోని 391 ఇందిరా మహిళా శక్తి భవనల నిర్మాణానికి గాను ఒక్కొక్క భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయలతో మొత్తం 39 కోట్ల 10 లక్షలకు సంబందించి శ్రీయుత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. ఎ. రేవంత్ రెడ్డి గారు తేదీ 25.06.2026 రోజున వర్చువల్ గా శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించడము జరిగినదని 20 మండల సమాఖ్యలకు సంబంధించి 7 కోట్ల 20 లక్షల రూపాయలతో 20 బస్సులు కొనుగోలు చేసి టి జి ఆర్ టి సి సంస్థ కు ఇవ్వడము జరిగినది. ఇట్టి బస్సుల ద్వారా ప్రతి మండల సమాఖ్యకు ప్రతి నెల 69 వేల 468 రూపాయలు ఆదాయం రావడం జరుగుతుందన్నారు.

మెప్మా 2026-27 ఆర్దిక సంవత్సరంలో జిల్లాలో 134 సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 18 కోట్ల 27 లక్షల రూపాయల రుణాన్ని మంజూరి చేయడం జరిగింది మరియు 854 మహిళా సంఘాలకు 3 కోట్ల 9 లక్షల రూపాయల వడ్డీలేని రుణాలు మంజూరి చేయడం జరిగిందనిఇందిరా మహిళా శక్తిలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 50 వ్యక్తిగత యూనిట్లకు 98 లక్షల రూపాయల ఋణాలు మంజూరు చేశామన్నారు

పంచాయతి రాజ్ శాఖ మెదక్ జిల్లాలో యం జి ఎన్ ఆర్ ఇ జి యస్ పథకం ద్వారా మొత్తం 1086 పనులకు గాను 98 కోట్ల 51 లక్షల రూపాయలు మంజూరు అయినాయి దానిలో భాగంగా 271 పనులు పూర్తిచేసి మరో 438 పనులు పురోగతిలో ఉన్నాయి. అలాగే యస్ డి ఎఫ్ లో మొత్తం 219 అభివృద్ధి పనులు మంజూరు కాగా 42 పూర్తి స్థాయిలో ఉండగా మిగితా పనులు పురోగతి లో ఉన్నాయన్నారు. పోలీస్ శాఖ శాంతిభద్రతల పరిరక్షణలో, నేరాలు నిరోధించడంలో, రహదారుల ప్రమాదాల నివారణలో, మత్తు పదార్థాల మరియు సైబర్ నేరాల నియంత్రణ కొరకు కృషి చేస్తున్న పోలీస్ యంత్రాంగానికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక ప్రభుత్వ పథకాలు అంటే కాగితాలపై కాదు... ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తేవాలన్న ఉద్దేశంతో "ప్రజాపాలన - ప్రగతిప్రణాళిక" పేరుతో కార్యక్రమాన్ని మార్చి 6 నుండి 99 రోజుల పాటు, గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు, అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం ఒక ఉద్యమంలా సాగింది. ఊరు వాడ సమస్యల పరిష్కారమే పరమావధిగా ప్రతి అధికారి పని చేశారు. వేగంగా ఫైళ్ల క్లియరెన్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. పర్యాటకం మెదక్ జిల్లాలోని పరిసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ వన దుర్గా అమ్మవారి ఏడుపాయల ఆలయంలో వసతి గృహాల ఏర్పాటు కోసం టూరిజం శాఖ ద్వారా 7 కోట్ల రూపాయలు మజూరు చేసి, అలాగే మెదక్ పోర్ట్ పునరుద్దరణ కోసం 57 లక్షలు రూపాయలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మెదక్ జిల్లాలో టూరిజం డెవలప్మెంట్ కమిటీని ఎర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనికి మెదక్ జిల్లాలోని ప్రతి పౌరులు, అధికారులు, సిబ్బంది, మీడియా మిత్రులు సహకారంతో మరియు ప్రత్యేక అధికారి శ్రీమతి ఎ. వాణి ప్రసాద్ గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతం కావడం విశేషంగా వెల్లడించారు.

చివరిగా మెప్మ అధ్యర్యంలో 3.5 కోట్ల రూపాయల జంబో చెక్కును లబ్ధి దారులకు అందించి, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థులకు జ్ఞాపికను అందించారు. స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలకు సన్మానించడం జరిగింది

ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి విజయవంతం చేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు. జిల్లాను అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలుపుటలో ప్రజలు, ఉద్యోగులు, ప్రతి ఒక్కరు పనిచేయాలనీ సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, అదరపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ,మెదక్ ఆర్డీవో రమాదేవి, డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, డీఎస్పీ ప్రసన్నకుమార్, ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు పుర ప్రముఖులు మీడియా మిత్రులు హాజరయ్యారు.

# ఘనంగా జాతీయ పతాకావిష్కరణ




**పాపన్నపేట, ఆగస్టు 15( మహా ప్రభ )**
స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం పాపన్నపేటలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. పాపన్నపేటలో సర్పంచ్ పావని నరేందర్ గౌడ్,కుర్తివాడలో సర్పంచ్ చెట్టుకింది శ్రీధర్,ఎంపీడీఓ కార్యాలయంలో డిఎల్ పివో యాదయ్య,వ్యవసాయ శాఖ కార్యాలయం పైన ఏవో శ్రీనివాస రాజు,తహసీల్ కార్యాలయం పైన తహశీల్దార్ సతీష్ కుమార్,ఠాణాలో ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,వ్యవసాయ సహకార సంఘం సొసైటీ వద్ద చైర్మన్ మల్లేశం,జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ నర్సింలు,ఏడుపాయల వనదుర్గమ్మ దేవస్థాన కార్యాలయం వద్ద సిబ్బంది,చేనేత సహకార సంఘం వద్ద చైర్మన్ కొడపాక విఠల్,కాంగ్రెస్,బీఆర్ఎస్,బీజేపీ పార్టీ నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు.

# రెపరెపలాడిన జాతీయ జెండా



**పాపన్నపేట, ఆగస్టు 15( మహాప్రభ )**
80 వ భారత స్వాతంత్ర్య దినోత్సవశీ సందర్భంగా శనివారం పాపన్నపేట మండల ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా మండల అధ్యక్షుడు నర్సాగౌడ్,ఉపాధ్యక్షుడు పుర శ్రీకాంత్,సుభాష్ గౌడ్,యాదగిరి,భాను,మహేష్,శివ కుమార్,మధు,శివ గౌడ్ రాము పాల్గొన్నారు.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com